

# 7న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక

నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు


ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 05, డిసెంబర్ 2024 16 పేజీలు






## ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతంపై.. ఫోకస్

ఫలితాల మెరుగుకు ప్రణాళిక

- ప్రత్యేక తరగతుల నిర్వహణ
- ఈ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి
- ప్రయోగశాలల అవసరాల నిమిత్తం
- నిధుల కేటాయింపునకు నిర్ణయం
- కౌన్సిలర్ల నియామకం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతంపై ప్రభుత్వము ఫోకస్ పెట్టింది. ఎక్కువ శాతం ఉంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపద్యంలో ప్రత్యేక కార్యాచరణను రూపొందించి విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల నుండి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యార్థుల సంఖ్య పెంపుకు ఇంటింటి ప్రచారము నిర్వహించిన సంగతి తెలిసిందే. వచ్చే మార్చిలో వార్షిక పరీక్షలు జరగనున్నందున ఇంటర్మీడియట్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకుగాను 90 రోజుల ప్రణాళికను అధికారులు రూపొందించారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు నిర్ణయించారు.




2 లో..

## వరదలతో నష్టపోయిన ప్రాంతాల పరిశీలన

- కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పర్యటించిన జాతీయ విపత్తు నిపుణుల బృందం
- జరిగిన నష్టం అంచనా వేసిన బృందం
- నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

హుజూర్నగర్ ,కోదాడ నియోజకవర్గ లలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందాం ఏ ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బుధవారంసందర్శించారు. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి,



2 లో..



## ఆలేరు ఎక్సైజ్ సర్కిర్‌లో.. ఆగని కల్తీ మద్యం

- రెచ్చిపోతున్న మద్యం మాఫియా
- చేతులెత్తేసిన ఎక్సైజ్ శాఖ

రాజాపేట, ప్రభాతవార్త

అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు యదేచ్ఛగా కొనసాగుతుండగా ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట,తుర్కపల్లి, మోటకొండూర్ మండలాలలో ఒక్క బెల్ట్ షాపు కూడా లేదని ఆలేరు ఎక్సైజ్ శాఖ అధికారులు దాటవేసే ధోరణి అవలంబిస్తుండడంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి . యాదగిరిగుట్ట లాంటి పుణ్యక్షేత్రం వద్ద, ఆలేరు హైవేలపై,

2లో...

## అలా వేశారు... ఇలా పాడైపోయింది...!

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- నాసిరకం పనులతో అస్తవ్యస్తంగా రోడ్ల దుస్థితి
- కోట్లాది రూపాయలు దుర్వినియోగమైన వైనం

రామన్నపేట, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి మండల కేంద్రంలో వేసిన ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారై మూన్నాళ్ళ ముచ్చటగానే మారింది. చిట్యాల నుండి భువనగిరి వైపుగా వెళ్ళే ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం ఆర్.అండ్.బి నిధులు 8.5కోట్ల



2 లో..

## ప్రభుత్వ కళాశాలల బలోపేతంపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం కళాశాల సమయానికి ముందు 9 గంటల నుంచి 9 గంటల 45 నిమిషాల వరకు, సాయంత్రం కళాశాల సమయం ముగిసిన తర్వాత నాలుగు గంటల నుంచి 4.30 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు నిర్ణయించారు. సబ్జెక్టుల వారిగా టైం టేబుల్ ను తయారు చేసి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. ఇప్పటికే ప్రభుత్వ కళాశాలలో రెగ్యులర్ కోర్సులతోపాటు వృత్తి విద్య కోర్సులను కూడా నిర్వహిస్తున్నారు. వృత్తి విద్య కోర్సుల్లో చేరి పూర్తి చేసిన విద్యార్థులు ఆ తర్వాత ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. ఈ కోర్సులతో విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలోనే రెగ్యులర్ కోర్సులు చదువుకున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. పలువురు విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో సీట్లు కూడా సంపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకు వేసి మెరుగైన ఫలితాలు సాధించాలని 90 రోజుల ప్రణాళిక రూపొందించి అమలు చేసేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో 428 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 42 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8, నల్లగొండ జిల్లాలో 22, యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం 50 శాతానికి మించడం లేదని ఉద్దేశంతో ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. గత విద్యా సంవత్సరం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 40 శాతం మంది మాత్రమే విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులు కళాశాలలకు రెగ్యులర్గా రావడం లేదు. తరగతులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో చదువులో వెనుకబడి ఫెయిల్ అవుతున్నారు. దీనిని అధిగమించేందుకే అధికారులు చర్యలు చేపట్టారు. పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ సౌకర్యం ఉంది. సదరు కళాశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతున్నారు. దీంతో ఆయా కళాశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయి. హాస్టల్ సౌకర్యం లేని కళాశాలలో మాత్రం విద్యార్థులు తరగతులకు సక్రమంగా హాజరు కాకపోవడం వార్షిక పరీక్షలు మంచిగా రాయకపోవడంతో ఫలితాల శాతం తగ్గుతుంది. ఈ క్రమంలోనే ఫలితాల మెరుగుకు చర్యలు చేపట్టారు. ఈనెల 2న కళాశాలల స్థాయిలో సమావేశాలు కూడా నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల పరిస్థితిని వివరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఇకనుంచి విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించనున్నారు. ఈ నెలాఖరు వరకు సిలబస్ను పూర్తిచేసే విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంది. జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు కళాశాలలను తనిఖీ చేస్తూ ప్రిన్సిపాల్, అధ్యాపకులకు తగిన సూచనలు సలహాలు అందజేయడంతో పాటు ఫలితాలు మెరుగుకు తీసుకోవలసిన చర్యలు వివరించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఒక మహిళ, మరొకరు పురుష అధ్యాపకులను కౌన్సిలర్లుగా నియమించాలి. విద్యార్థులు పరీక్షలను ఒత్తిడి లేకుండా రాయాలి. ఒత్తిడికి గురవుతే కౌన్సిలర్లు కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. టెలి మానస్, టోల్ ఫ్రీ నెంబర్ లో అందుబాటులో ఉండే సైకాలజిస్టుల సేవలు పొందాలి. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి కళాశాలలో కనీసం నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పర్మినెంట్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూసుకోవాలి. ఎక్కువ శాతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న ప్రయోగశాలలో విద్యార్థులు ప్రయోగాలు చేసేందుకు సరిపడా మెటీరియల్ లేదు. నామమాత్రంగా ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షల సమయంలో తూతూ మంత్రంగా ప్రయోగాలు చేస్తూ పరీక్షలు అయిపోయాయి అనిపించుకుంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రయోగాలు చేసేందుకు సరిపడా మెటీరియల్ లేదు. ఈ క్రమంలో ఒక్కొక్క కళాశాలలో ప్రయోగశాలల అవసరమేరకు 25 వేల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. సదరు పైకంతో ప్రయోగాలకు కావాల్సిన పరికరాలను కొనుగోలు చేసుకుని ప్రాక్టికల్ పరీక్షల ముందు ప్రయోగాలు చేసే అవకాశం కలుగుతుంది. కొన్ని కళాశాలలో ప్రయోగశాలలో తెరవని పరిస్థితి కూడా ఉంది. ఇంటర్మీడియట్ లో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో కూడా గత విద్య సంవత్సరం నుండి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రాక్టికల్ పరీక్షలకు మరింత డిమాండ్ పెరిగింది. సౌకర్యాల కొరత, పక్కా భవనాలు లేకపోవడం, పలు సమస్యల కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరేందుకు ముందుకు రాకపోవడంతో కళాశాల లు వెలవెలబోతున్నాయి. ఈ క్రమంలోనే బలోపేతం చేసేందుకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అందుకు అనుగుణంగా కళాశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వము , అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 4**

రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై ముందుగా ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, రెవిన్యూ, పోలీస్,ఇరిగేషన్,తదితర అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే ప్రదేశాలు, అక్కడ చేయవలసిన ఏర్పాట్లు ,పోలీస్ బందోబస్తు, తదితరు అంశాలపై చర్చించారు.తర్వాత నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలకు వెళ్లి వైద్య కళాశాల ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లు ,విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి ,వైట్ కోట్ వేరింగ్ సెర్మనీ ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. అనంతరం స్థానిక రైతుబజార్ వద్ద శంకుస్థాపన చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం,మున్సిపల్ అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లు, డయాస్, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు, విఐపిలకు ఏర్పాట్లు, హెలిప్యాడ్ తదితర అంశాలను పరిశీలించారు. ఆ తర్వాత ఉదయ సముద్రం ఎత్తిపోతల కింద బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్లోకి డెలివరీ ఛానెల్ ద్వారా నీరు వదిలెందుకు చేసిన ఏర్పాట్లు, హెలిప్యాడ్, పైలాన్ ను, అలాగే డెలివరీ ఛానల్ ద్వారా రిజర్వాయర్ లోకి వచ్చే నీటి ప్రదేశాన్ని పరిశీలించారు.అక్కడే మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి,ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈనెల 7న జిల్లాకు రానున్నారని తెలిపారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లేముల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద బ్రాహ్మణ వెల్లెముల డెలివరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం దామరచర్ల మండలం వై టి పి ఎస్ యూనిట్ 2 ను ప్రారంభించనున్నారని, అలాగే మెడికల్ కళాశాల ప్రారంభం ,నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీ లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించి అవసరమైన ముందస్తు సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని శాఖల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రాక కోసం అవసరమైన ఏర్పాట్లు అన్ని చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా బ్రాహ్మణ వెల్లేముల చేరుకుంటారని, ఆక్కడ కార్యక్రమం ముగిసిన తర్వాత వైటిపిఎస్ వెళతారని,ఆ తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం,ఇతర కార్యక్రమాలకు శంకుస్థాపన,ఎం జి కళాశాల మైదానములో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఇందుకుగాను నల్గొండ జిల్లా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయా కార్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నూటికి నూరు శాతం బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు అదనపు జె సి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఇరిగేషన్ సి ఈ అజయ్ కుమార్,ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,నల్గొండ ఆర్డీవో అశోకె రెడ్డి,డి ఎస్ పి శివరాం రెడ్డి, రెవెన్యూ ,పోలీస్ అధికారులు , తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

## అలా వేశారు... ఇలా పాడైపోయింది...!

(మొదటి పేజీ తరువాయి..)

రూపాయలు మంజూరు చేయగా పట్టణంలోని హరిజనవాడలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీహాలు నుండి సిరిపురం వెళ్లే రహదారి వరకు గుత్తేదారు తూ..తూ.. మంత్రంగా డివైడర్, రహదారి పనులను చేపట్టి చేతులు దులుపుకున్నాడు. ఈ పనుల్లో సంబందిత అధికారుల పర్యవేక్షణ ఏ మాత్రం లేకపోవడంతో ఆ నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడంతో "కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయిన" చందంగా ఉన్న రోడ్డును పాడుచేసి విస్తరణ పనుల్లో భాగంగా గుత్తేదారు చేపట్టిన నాసిరకం పనులతో ప్రస్తుతం గుంతల రోడ్లుగా మారి ప్రయాణికుల పాలిట శాపంగా తయారైంది. తొలిదశలో డివైడర్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో సిమెంటుతో పాటు కంకరపొడి(డస్ట్)ను ఎక్కువ మోతాదులో కలిపి ఈ పనులను చేపట్టడమే కాకుండా కనీసం ఇసుకను ఏమాత్రం వాడకపోవడం, ఈ నిర్మాణపు పనులకు నీటితో సరైన క్యూరింగ్ చేయకపోవడంతో నెలలు గడవకముందే తిరిగి నేడు ఈ నిర్మాణ పనులకు మరమ్మత్తులు చేయాల్సిన దుస్దితి దాపురించిందని పలువురు ప్రయాణకులు ఆరోపిస్తున్నారు. ఇలా అడుగడుగునా నాసిరకం పనులు చేపడ్తున్నట్లు ఆనాడే వార్త దినపత్రికలో ఆధారాలతో సహా తెలియజేసినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ రోడ్డు ఏర్పాటు చేసినా అడుగడుగునా ప్రమాదకరమైన గుంతలు ఏర్పడి ప్రయాణికుల పాలిట యమపాశంలా తయారైంది. ప్రస్తుతం ఈ కొత్త రోడ్డుకు తిరిగి వెంటనే మరమ్మత్తులు చేయాల్సివస్తుందని, ఇప్పటికైనా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసేందుకు భాద్యులైన గుత్తేదారుపై, సంబందిత ఆర్.అండ్.బి శాఖ అధికారులపై పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్దానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ఆగని కల్తీ మద్యం

(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాలిటీ పట్టణ కేంద్రాలలో కూడా మద్యం ఏరులై పారుతుంది.దింతో మహిళలు, సామాన్యులు ,విద్యార్థులు, రైతులు, వ్యాపారస్తులు, పడుతున్న బాధలు ఎక్సైజ్ శాఖ అధికారులకు పట్టడం లేదు. బెల్ట్ షాపులో అమ్ముతున్న వారికే ఎక్సైజ్ శాఖ అధికారులు భయపడుతున్నరు. గ్రామాలలో బెల్ట్ షాపులు విక్రయిస్తున్న వారిదే దౌర్జన్యం పెత్తనం ,వారు మాట్లాడుతున్నదే చేస్తున్నదే శాసనంగా మారిపోయింది. గ్రామంలో మంచినీటి సమస్య ఉన్నప్పటికీ మద్యం సమస్య మాత్రం లేకుండా బెల్ట్ షాపులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు,రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో నకిలీ మద్యం కూడా విక్రయం జరుగుతున్నట్లు తెలుస్తోంది. మందుబాబుల నిలువు దోపిడీ....వైన్ షాపులను దక్కించుకుంటున్న వ్యాపారీ లక్షల్లో పెట్టిన పెట్టు బడులు తిరిగి రాబట్టుకునేందుకు అడ్డదారుల్లో సంపాదనకు ఎగబడు తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తూ హోల్ సెల్ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. చిన్న బ్రాండ్ లక్షయంగా కల్తీ..మద్యం కల్తీకి సంబంధించి చిన్న బ్రాండ్లు, ఎక్కువఅమ్మకాలు జరిగే మద్యం బాటిళ్లను అక్రమార్కులు ఎంచుకుంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా రాయల్ స్టాగ్, ఐబీ మొదలుకుని సిగ్నేచర్, బ్లెండర్స్ ప్రైడ్ వరకు కల్తీ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటి కల్తీకి ఎవరూ పెద్దగా ఫిర్యాదులు చేయరన్న ధైర్యంతో నిస్సిగ్గగా కల్తీకి పాల్పడుతున్నారు. నిత్యం మద్యం సేవించేమందుబాబులు మద్యంలో తేడాను గమనించి సదరు బెల్ట్ షాపు నిర్వాహకులతో గొడవలకు దిగుతున్న సందర్భాలు అనేకం ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్నాయి.నైపుణ్యం ఆధారంగానే అక్రమాలు..గోలా మూత ఉండడం వల్ల సీసాలోంచి మద్యాన్నిబయటకు తీయడమే కానీ లోనికి పోసే అవకాశముండదు. కానీ నైపుణ్యం ఉన్న కొందరు మాత్రం గోలా మూతతో సహా బయటకు తీస్తున్నారు. ఫుల్ బాటిల్ లోని మద్యాన్ని బయటకు తీసి నీళ్లు,స్పిరిట్, ఇతర చౌకబారు మద్యాన్ని నింపి మళ్లీ మూతనుబిగిస్తారు. దీనికి కొన్ని ప్రాంతాల్లో బార్ రెస్టారెంట్లలో పనిచేసిన వారిని ప్రత్యేకంగా జీతం ఇచ్చి నియమించుకుంటారన్న ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి .ఇక మామూలు ఆఫ్ బాటిల్, క్వార్టర్లో సునాయసంగా మూతలు తీసి కల్తీచేస్తుంటారు. మూతలు తీసి కల్తీ చేసే వారి కుడి ఎడమ చేతులకు అరచేతుల్లోని బొటన వేళ్ల కింద ప్రాంతం కాయలు కాసే అవకాశం ఉంది.కల్తీ ఎలా జరుగుతోందంటే...మద్యం దుకాణం మూసేసిన తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఈతంతును దుకాణంలో పనిచేసే సిబ్బందితో చేయిస్తున్నారు. ముఖ్యంగా ఎక్కువ అమ్మకాలు జరిగే బ్రాండ్లపై వీరు దృష్టి సారిస్తున్నారు. మూడు అంగుళాల సైజులో స్క్రూ డ్రైవర్ (కనెక్టర్) అనే చిన్న పరికరంతోసీసా మూతను తీస్తున్నారు. ఒక్కో బాటిల్నుంచి మద్యం తీసి, దాని స్థానంలో నీరు, ఖిస్పిరిట్‌ఖి కలుపుతున్నారు. తిరిగి యథావిధిగా మూతను పెడుతున్నారు.అలా సేకరించిన మద్యాన్ని ఖాళీ ఫుల్బాటిల్స్ పోసి దుకాణంవద్ద లూజు విక్రయాల్లో వినియోగిస్తున్నారు.

## వరదలతో నష్టపోయిన ప్రాంతాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి..)

హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. జరిగి న నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఏ నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్ కనుగొ చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్ కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్ షేక్ ఇమామ్ పంచాయ తీరాజ్ ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రచన అర్బన్ సెక్టార్ సభ్యులు శాఖల వారీగా కోదాడ హుజూర్నగర్ లో పర్యటించారు ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య ఆర్టీవో కోదాడ సూర్యనారాయణ ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ఆర్ అండ్ బి డి పవన్ తాసిల్దార్ పద్మ హుజూర్నగర్ తాసిల్దార్ కే నాగేందర్ స్వామి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థినిల అస్వస్థత పై తహశీల్దార్ జిల్లా అధికారులకు నివేదిక

పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 04 ప్రభాత వార్త: నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం దుగ్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఏలాంటి ఫుడ్ పాయిజన్ కి గురి కాలేదని పీఏ పల్లి తహసీల్దార్ జె. శ్రీనివాసరావు దేవరకొండ ఆర్డీవోకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.దుగ్యాల మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు (5) మంది మంగళవారం సాయంత్రం అనుకోకుండా అనారోగ్యానికి గురయ్యారని, ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్న పూజిత, బైపిసి ఫస్టియర్ చదివే మోనిక, సీఈసీ ఫస్టియర్ మల్లేశ్వరి, బైపిసి మొదటి సంవత్సరం నిఖిత, ఎంపీసీ ఫస్టియర్ కొమ్ము హరిణిలు అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. వారికి వాంతులై అనారోగ్యానికి గురైన వెంటనే పి ఏ పల్లిలో ఉండే ఆర్ఎంపీ డాక్టర్ పరమేష్ కు చూపించడం జరిగిందని, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి పంపించారని ఆర్ ఎం పి సూచించగా,మంగళవారం రాత్రి 10:30 గంటల కు దేవరకొండ ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాలేదని, అయితే కేవలం అస్వస్థతకు మాత్రమే గురైయ్యారని



,విద్యార్థుల్లో అలాగే వారి కుటుంబాలలో ఆందోళన వల్ల ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైనట్లు డాక్టర్లు తెలిపారని తహసీల్దార్ పేర్కొన్నారు,ఈ సంఘటనపై తనకు ఫోన్ ద్వారా సమాచారం అందిన వెంటనే దుగ్యాల మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగిందని, విద్యార్థులు గడచిన రెండు మూడు రోజుల నుండి అన్నం సరిగా లేదని స్పెషలాఫీసర్ కి తెలియజేయడం , అనుకోకుండా మంగళవారం ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు.మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డి.ఎస్.పి, గుడిపల్లి ఎం ఈ ఓ, దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. డ్యూటీ డాక్టర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యార్థులకు వెంటనే వైద్య చికిత్సలు అందించడం జరిగిందని, అంతేకాక అవసరమైన పరీక్షలను నిర్వహించిన అనంతరం ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని డాక్టర్లు ధృవీకరించారని, పైన పేర్కొన్న విద్యార్థుల్లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ లక్షణాలు కనిపించడం లేదని డాక్టర్లు వెల్లడి చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు ఉదయం అల్పాహారం మాత్రమే తీసుకున్నారని, అనంతరం ఎలాంటి భోజనం చేయలేదని, భోజనం చేయకుండా ఉండడం వల్ల నీరసించి పోయి అనారోగ్యం పాలైనట్లు ఆయన తెలిపారు. డాక్టర్ నివేదిక ప్రకారం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ,సరైన ఆహారం తీసుకోకపోవడం వల్లనే అలాంటి పరిస్థితి వచ్చినట్లు ఆయన చెప్పారు. తక్షణ వైద్య చికిత్స అందించడం వల్ల వారు కోలుకున్నట్లు తహసీల్దార్ తన నివేదికలో పేర్కొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మెనూ సక్రమంగా అమలు జరిగే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలి

సివిల్స్ సప్లై జిల్లా అధికారితో బిఆర్ఎస్వి నాయకులు వాగ్వాదం

పీఏ పల్లి మోడల్ స్కూల్ విద్యార్థినీలను పరామర్శించిన బిఆర్ఎస్వి బృందం

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 04 ప్రభాత వార్త:** విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలి అని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ లు అన్నారు.బుధవారం పీఏ పల్లి మోడల్ స్కూల్ లో ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థినీలను బిఆర్ఎస్ బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు జరిగే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అన్నారు. అనంతరం అక్కడ చేరుకున్న సివిల్స్ సప్లై జిల్లా అధికారితో బిఆర్ఎస్వి నాయకులు వాగ్వాదానికి దిగారు. విద్యార్థులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలను కస్తూబా గాంధీ పాఠశాలను



ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది.విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాధ సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్,వంగాల కృష్ణారెడ్డి, పాత్లవత్ లక్ష్మణ్, పోట్ల మధు,రమావత్ దామోదర్, అమరేందర్, పేర్ల రవి, అనిల్, చారి,తదితరులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం

కొండమల్లేపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలో సభ్యత నమోదు చేసు కోవాలని ట్రాక్టర్ నీ ప్రచార రథంగా చేసి మండల కేంద్రంలో గడపగడపకు తిరుగుతూ సభ్యత్వం



చేపించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూ 100/తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ 5 లక్షల ప్రమాద బీమా పొందవచ్చుని పేర్కొన్నారు.దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టిడిపి సభ్యత నమోదును విస్తృతం చేయాలని,అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా పయనిస్తుందని త్వరలో తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు.సభ్యత నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులల పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి మండల సీనియర్ నాయకులు గుండాల రామస్వామి,పీఏ పల్లి మండలం మాజీ అధ్యక్షుడు సీతారాములు యాదవ్,టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు వస్కుల రాజేష్ , అంజి,అజయ్,రాజు,శివ తదితరులు పాల్గొన్నారు…

# లోకసాని వెంకట్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

సూర్య హాస్పటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 04 ప్రభాత వార్త:** పిఏపల్లి మండల కేంద్రానికి చెందిన సాక్షి దినపత్రిక విలేఖరి లోకసాని రాంరెడ్డి గారి తండ్రి లోకసాని వెంకట్ రెడ్డి బుధవారం మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో లోకసాని వెంకట్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయ్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేర సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఐదు తులాల బంగారం చోరీ

చిట్యాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త: పట్టపగలే మహిళ వంటిపై ఉన్నటువంటి పుస్తెలతాడును చోరీ చేసిన సంఘటన చిట్యాల పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ధర్మ తెలిపిన వివరములు ప్రకారం ఉరుమడ్ల రోడ్డులో గల చేపూరి ప్రేమలత బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు ఒంటరిగా తన ఇంటిలో ఉండగా గుర్తు తెలియని ఇద్దరు యువకులు ఇంటిలోకి ప్రవేశించి చేతులతో గాయపరిచి ఆమె మెడలో ఉన్నటువంటి ఐదు తులాల బంగారు పుస్తెల తాడును బలవంతంగా తీసుకొని తమ ద్విచక్ర వాహనంపై పారిపోయారు. ఇట్టి విషయమై పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 4

రోడ్డు ప్రమాదంలో ఈ నెల 2 న గాయపడి చికిత్స పొందు తున్న మహిళ బుధవారం మృతి మృతి చెందిందని హుజూర్ నగర్ ఎస్ఐ జి ముత్తయ్య తెలిపారు.



ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జింకల లింగమ్మ (53) దినసరి కూలిగా పనిచేస్తుందని తెలిపారు. అందులో భాగంగా పని కోసం హుజూర్నగర్ వచ్చి ఈనెల 2 న సాయంత్రం జింకల లింగమ్మ అదే గ్రామానికి చెందిన పారుపల్లి రమేష్ మోటార్ సైకిల్ మీద హుజూర్ నగర్ నుంచి తిరిగి శ్రీనివాసపురానికి వెళ్లుచుండగా రమేష్ బైకును అతివేగంగా నడపడంతో లింగమ్మ రోడ్డుమీద క్రింద పడి తలకు బలమైన గాయాలు అయ్యాయన్నారు. గాయ పడిన లింగమ్మను హుజూర్ నగర్ పట్టణంలోని ఏరియా హాస్పటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిందని తెలిపారు. మృతురాలి చిన్న కుమార్తె జింకల తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# పర్యావరణ పరిరక్షణలో పిల్లలు భాగస్వాములు కావాలి

..ఉమా మహేశ్వర్‌రెడ్డి



**చింతపల్లి,4డిసెంబర్,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములను చేసి భావితరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎన్విరాల్ మెంటల్ సైంటిస్ట్ ఉమా మహేశ్వర్‌రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని మాల్ వెంకటేశ్వర నగర్ జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ,తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం స్కూల్ ఎర్త్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇందులో 6నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఇద్దరు చొప్పున ఈ కమిటీలను వేశారు.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణలో అందరినీ భాగస్వాములను చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని,గాలి నీరు కలుషితం కాకుండా చూడాలని ,అవి లేకపోతే మానవ మనుగడలేదని తెలిపారు.ఔషధ మొక్కల ఉపయోగం,మొక్కల పెంపకం,రక్షణ ప్లాస్టిక్ నివారణ,నీటి నిల్వ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో ప్రధానమైన చెట్టు చుట్టూ ఉపాధ్యాయులు,విద్యార్థులు మానవహారంగా ఏర్పాడి కర్తవ్య దీక్ష తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్,నరసింహ ప్రకృతిపై పాటలు పాడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి,మెంటార్ టీచర్స్ మోతీలాల్, సౌజన్య, సిజిఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మామిడిడి శంకర్,యంగ్ ఎర్త్ లీడర్ సీనియర్ ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి,గోపాల్,అన్వర్, దైవకుమారి ,ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర నిపుణుల బృందం

కోదాడ డిసెంబర్ 4 ప్రభాతవార్త : సెప్టెంబర్ నెలలో కురిసిన అకాల వర్షాలకు కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో పలు గ్రామాలు ముంపుకు గురై పంట పొలాలతో పాటు ఇండ్లను సైతం ప్రజలు కోల్పోయారు. వరద ముంపు ప్రాంతాలలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర విపత్తు నిర్వహణ నిపుణుల బృందం బుధవారం ఆయా గ్రామాలు పర్యటించి వివిధ విభాగాల అధికారుల సహకారంతో నష్టాన్ని లెక్కించింది నివేదికను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు నిపుణుల బృందం తెలిపింది. కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి, హుజూర్నగర్ నియోజకవర్గంలోని బూరుగడ్డ ,చౌటపల్లి ,మఠంపల్లి ప్రాంతాలలో వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. హుజూర్నగర్ నందు బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువు ట్యాంకును, చౌటపల్లిలోని ఊర చెరువు ట్యాంకులు ,మఠంపల్లి లోని మామిళ్ళ చెరువును బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సభ్యులకు వివరించారు. బూరుగడ్డ లోని నల్లచెరువు తెగిపోవడం వలన 1570 ఎకరాలలో



పంట నష్టం సంభవించిందని సుమారు 360 ఎకరాలు వరదల వల్ల కొట్టుకుపోయాయని అగ్రికల్చరల్ ఏవో వివరించారు. సెప్టెంబర్ లలో వచ్చిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన పంట నష్టం గురించి రోడ్లు ,ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాల గురించి వరదల వల్ల చనిపోయిన పశువులు ,ప్రాణ నష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బృందానికి వివరించారు. సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని, అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్లు బృందం అంచనా వేసింది. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. ఈ నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్, శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్, కసుగొ చీఫ్ సైంటిస్ట్, అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్ ,కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్, షేక్ ఇమామ్ పంచాయతీరాజ్ ,ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రచన అర్బన్ సెక్టార్ సభ్యులు, శాఖల వారీగా కోదాడ హుజూర్నగర్ లో పర్యటించారు ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య కోదాడ ఆర్డిఓ సూర్య నారాయణ హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు హుజూర్నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ఆర్ అండ్ బి డి పవన్, కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ, ఎండిఓ వివి రామచంద్రరావు, హుజూర్నగర్ తాసిల్దార్ కే నాగేందర్ స్వామి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెనూ సక్రమంగా అమలు చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతలు పాటించాలని ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మెనూ పెంచాలని ప్రతి విద్యార్థికి 150 గ్రాములు చొప్పున రైస్ ఇస్తుండటంతో సరిపోవటం లేదని విద్యార్థికి 200 గ్రాముల చొప్పున రైస్ ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుపోవాలని ఉపాధ్యాయులు ఎంపీడీవోని కోరారు. నిత్యవసర ధరలు పెరగడంతో వాటికి అనుగుణంగా మెనూ చార్జీలు కూడా పెంచాలని, జనవరి నెల నుండి మధ్యాహ్న భోజన బిల్లులు రావటం లేదని, పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన నిర్వాహకుల



వేత నాలు, బిల్లులను వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఎంపీడీవోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహణ ఇంచార్జ్, ఉపాధ్యాయులు వేపూరి పర్వతాలు, పాఠశాల ఉపాధ్యాయులు శోభన్ బాబు, సత్యనారాయణ, షైక్ మేరాజుద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోని ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలి

హెచ్ఎం షేక్ సలీమా



అనంతగిరి డిసెంబర్ 04,ప్రభాతవార్త. : ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ సలీమా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయు లుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ స్వపరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ గా వెన్నెల, ఎమ్మెల్యేగా అక్షయ, డీఈవోగా సిరి, ఎమ్మార్వో గా అమృత, ఎంఈఓ గా సీమ, హెడ్మాస్టర్ గా వినీల, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లింగమ్మ, ఉపాధ్యాయులు సుకన్య, కనకారావు, బాలరాజు, లక్ష్మి, గోవిందరెడ్డి నాగమణి, పిడి సైదులు, వసీం, జానకి రాములు, ఉపేంద్రమ్మ, జానీమియ తదితరులు పాల్గొన్నారు.

# దాతల విరాళం

నడిగూడెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త. స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుబంధంగా కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి బుధవారం విరాళం ప్రకటించారు. నడిగూడెం సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు 50 సిమెంట్ కట్టలు విరాళంగా అందజేశారు. రామాపురం గ్రామానికి చెందిన మెండే వెంకటేశ్వర్లు, లింగమ్మ దంపతులు 20,116 రూపాయలు, నడిగూడెంకు చెందిన చిల కేశరపు లక్ష్మయ్య, బుచ్చమ్మ దంపతులు 5,116 రూపాయలు విరాళంగా అందజేశారు. బరాకత్ గూడెం గ్రామానికి చెందిన చల్ల శేఖర్ పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, కొండా వెంకన్న, దయాకర్, సూర్యప్రకాశరావు, భువనగిరి ఉపేందర్ అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.



## కోదాడ



వార్త

# గురుకులను సందర్శించిన జాతీయ విపత్తుల కమిటీ



నడిగూడెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జాతీయ విపత్తుల కమిటీ సందర్శించింది. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ప్రిన్సిపాల్ సిహెచ్. అడిగి తెలుసుకున్నారు. పాఠశాలను పరిశీలించిన అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ విపత్తుల కమిటీ సభ్యులు ప్రసన్నకుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లత, సభ్యులు విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

మునగాల డిసెంబర్ 4 ప్రభాతవార్త



పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని స్థానిక తహసిల్దార్ వి ఆంజనేయులు ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్ లు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మండల కేంద్రంలోని ఆదర్శ కస్తూర్బా బాలికల విద్య లయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకి అందించే బియ్యంలో పురుగులు రాకుండా జాగ్రత్త పడాలని ,తాజా కూరగాయలను ఉపయోగించి పిల్లలకు వడ్డించాలని చెప్పారు. భోజనానికి ముందు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులచే నాణ్యతలను నిర్వహించాలని, భోజన శాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా జాగ్రత్త పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. నిత్యం ఉపాధ్యాయులు పర్యవేక్షణలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు పాఠశాల ప్రిన్సిపల్ సైదయ్య గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గోశాలకు గడ్డిమోపుల విరాళం



నడిగూడెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త. మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మారిశెట్టి నరసింహారావు, నాగమణి ఎన్టీఆర్ జిల్లా శ్రీ వేద్రాద్రి గోశాలకు పదివేల రూపాయలు విలువచేసే గడ్డిమోపులను బుధ వారము విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం గోశాలకు విరాళంగా గడ్డిమోపులు అందజేస్తున్నట్లు నరసింహారావు తెలిపారు. తానే స్వయంగా ట్రాక్టర్ పై గడ్డిమోపులను తీసుకెళ్లి గోశాల నిర్వాహకులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

# 66 మోసాలతో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి

...లాలు నాయక్



**చింతపల్లి,4డిసెంబర్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు,66 మోసాలు చేయడం ప్రజలందరికీ తెలిసిపోయిందని ,6గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగట్టేందుకు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లాలునాయక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు,మోసపూరిత గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు నేడు సంవత్సర కాలం పూర్తయినా ఇప్పటివరకు ఎలాంటి హామీలను పూర్తి స్థాయిలో అమలు పరచలేదని, రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అమలు పరిచేంతవరకు బిజెపి ప్రజల తరుపున పోరాటం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారెంటీలు,66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని, పించన్ లబ్దిదారులకు నెల 4వేలు ఇస్తామని మోసం చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు.రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12వేల రూపాయలు ఇవ్వకుండా, మహాలక్ష్మి పథకం కింద కళ్యాణలక్ష్మి,తులం బంగారం, మహిళలకు 2500 ఇవ్వకుండా సంవత్సరకాలంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా చేయకుండా,డిక్లరేషన్‌ల పేరుతో ఓట్లు దండుకొని 100రోజుల్లో 6 గ్యారెంటీలుఅమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో పరిపాలనచేసే నైతిక అర్హత లేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుండాల అంజయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ నరేందర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ,అంకూరి నరసింహ, అంజి నాయక్,వేన్నం శేఖర్,సముద్రాల నగేష్, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శులు కట్ట సైదులు,బొడ్డు మహేష్,యువ మోర్చా నాయకులు కుందేల శ్రీశైలం,గజ్జ అభినవ్,తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గడ్డమీది సాయి

*డిండి, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



డిండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గడ్డమీది సాయి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన గడ్డమీది సాయి మాట్లాడుతూ మండలంలో యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేస్తానని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను గురించి వివరిస్తా మన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం ఇంటింటికి చేరవేయాలని ఈ సందర్భంగా గడ్డంమీది సాయి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అదేవిధంగా తన నియామకానికి కృషి చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేనివెంకటేశ్వరరావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## దాతలు సహకారం అందించడం మంచి శుభపరిణామం

**పెద్దవూర, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** దాతలు సహకారం అందించడం మంచి శుభపరిణామమని పొట్టేవానితండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి అన్నారు. బుధవారం రమావత్ రక్షిత బాయి తండ్రి కీర్తిశేషులు నాగేశ్వర్‌రావు జ్ఞాపకార్థం విద్యార్థులకు టైబెల్ట్, గుర్తింపు కార్డులను వారి తాత అయిన రమావత్ రామకోటి విశ్రాంత ఉపాధ్యా యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల కోసం సాయం అందించినందుకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్ష





*నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

ఈ నెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం నానున్నందున ఆయన పర్యటనకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.బుధవారం ఉదయ సముద్రం ఎత్తిపోతల క్రింత బ్రాహ్మణ వెల్లెంల రిజర్వార్‌లోకి డెలివరి ఛానల్ ద్వారా నీరు వదిలేందుకు చేసిన ఏర్పాట్లు, హెలిప్యాడ్, పైలాన్‌ను అలాగే డెలివరీ ఛానల్ ద్వారా రిజర్వాయర్‌లోకి వచ్చే నీటి ప్రదేశాన్ని పరిశీలించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి శాకల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి , ఇతర మంత్రులు , ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు జిల్లాకు రానున్నారని తెలిపారు.బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం క్రింద బ్రాహ్మణ వెల్లెంల డెలివరీ ఛానల్స్‌ను ప్రారంభిస్తారని , అనంతరం దామరచర్ల మండల వైటిపిఎస్ యూనిట్ -2ను ప్రారంభించనున్నారని, అదే విధంగా మెడికల్ కశాళా ప్రారంభం, నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అబివృద్ధి కార్యక్రమాలకు శ ంకుస్థాపనలు చేయనున్నారని ఆమె తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.ఈ నెల 7న మద్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా బ్రాహ్మణ వెల్లెంల చేరుకుని ఇక్కడ కార్యక్రమాలు ముగిసిన అనంతరం దామరచర్లకు వెళతారని, అక్కడి కార్యక్రమాలలో పాల్గొని నల్లగొండలోని ఎన్‌జి కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.అన్ని బందోబస్త్ ఏర్పాట్లను పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు నల్లగొండజిల్లా పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులను ఆయా కారర్యక్రమాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రత్ సింగ్ తెలిపారు.సమావేశంలో అదనపు జె.సి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఇరిగేషన్ సిఈ అజయ్ కుమార్, డిఎస్‌పి శివరాం రెడ్డి, రెవెన్యూ , పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాలు ఎవరి కోసం

### రైతులేలేని సంబరాలు
### సంపదను సృష్టించాలి,పేదలకు పంచాలి
### ముఖ్యమంత్రి బాధ్యతను గుర్తెరిగి పాలన సాగించాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త** ప్రజా పాలనా విజయోత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజయోత్సవాలు కేవలం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయినా ప్రజలను మోసం చేయడంలో విజయం సాధించినందుకు జరుపుకుంటున్నారని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మండల ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సమయంలో దేవుళ్ళపై ఒట్టు వేసి ఇచ్చిన హామీలను ఎంతమేరకు అమలు చేశారని ఆయన ప్రశ్నించారు.6 హామీలు కాకుండా 7వ హామీగా ప్రశ్నించే గొంతులను మూయించడానికి అక్రమ కేసులు బనాయించడం, అమాయకులను ఇరికించడం అనే హామీని తూచా తప్పకకుండా నెరవేర్చారని, ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు మొట్టికాయలు వేస్తున్న కేటీఆర్, హరీష్‌రావులను ఇబ్బందులు పెట్టడానికి మాత్రం శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఇచ్చిన 6 హామీలలో కేవలం ఉచిత బస్సులు అని చెపి ్ప ఆడబిడ్డలు బస్సులలో సీట్లుకూడా దొరకకుండా సమస్యలను ఎదుర్కోవడంలో సఫలీకృతమయ్యారని ఎద్దేవా చేశారు.ప్రతి జిల్లాలో నిర్వహించే ఉత్సవాలలో పాల్గొనే వారు లేక 33 జిల్లాలనుండి రైతులు మహబూబ్‌నగర్‌కు తరలించాలని చూసినా సరైన స్పందన రాలేదని ఆయన అన్నారు.కలహాలు సృష్టించి కాలం వెల్లబుచ్చడం కాదని, ఇప్పటికైనా సమయం మించిపోలేదని ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తూ ప్రపంచ బ్యాంకుల నుండి రుణాలను తెస్తున్నారని ఆరోపించారు. మాల మాదిగలకు పంచాయితీలు పెట్టి పబ్బం గడుపుతున్నారని , నిజమైన పాలన కేసీఆర్‌ను చూసి నేర్చు కోవాలని, అన్నారు.కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలకు చెందిన నియోజకవర్గాలకు, జిల్లాలకు మాత్రమే నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.గ్యారంటీలు అమలు చేయలేకపోతే వెంటనే రాజీనామా చేసి ప్రజాకోర్టులో మళ్ళీ ఓట్లకోసం కలబడాలని అన్నారు.ఒక సంవత్సరం లోనే కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావలనే స్థితికి ప్రజలు చేరుకున్నారని ,రాజ్యాంగ విరుద్ధమైన భాషను మాట్లాడుతూ చరిత్రకు ఎక్కిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ అని అన్నారు.ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధి దళితులకు గౌరవప్రదంగా ఉండేలా చేశారు కానీ వారిని కించపరిచేలా కాదని అన్నారు.సంపద సృష్టించాలి, దానిని పేదలకు పంచాలని, అదే ముఖ్యమంత్రి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫి, రైతు బంధు, ధాన్యం కొనుగోళ్ళు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.పరిపాలన పూర్తి స్థాయిలో నిర్వహించలేని రేవంత్ రెడ్డికి కేసీఆర్‌పై ఆరోపణలు చేసే స్థాయిలేదని అన్నారు.కేసీఆర్ హయాంలో పూర్తయిన ప్రాజక్టులకు తన పేరు పెట్టుకుని ప్రారంభించడం శోచ నీయమని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని వర్గాలతో చేసిన అభివృద్ధిని వివరించి వారి ఆమోదంతో నిజమైన విజయోత్స వాలను నిర్వహించుకోవాలని సూచించారు. విద్యాశాఖకు సరైన మార్గ దర్శకాలను ఇవ్వలేక పూర్తిగా విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిందని, కేసీఆర్ హయాంలో అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్ని వసతులు కల్పించిన స్థితి నుండి నేడు కనీస వసతులు లేక సరైన ఆహారం అందించలేక మొత్తం గురుకులాలు దీనస్థాయికి చేరుకున్నాయని, ఎక్కడా కూడా సరైన ఆహారం లేక ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.ఒక్కటని కాదు అన్ని వర్గాలలో అభివృద్ధి సంక్షేమం లోపించిందని అన్నింటినీ వెంటనే సరిచేయాలని లేదంటే ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, కొండూరు శంకర్, చిరుమర్తి యాదయ్య, మేకల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీధర్, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, కోఆప్షన్ సభ్యుడు వాజిద్ అలీ, పనస వెంకటయ్య, బోయపల్లి శ్రీను, నడింపల్లి నాగరాజు, చిక్కులళ్ళ యాదగిరి,శంకర్, మట్టిపల్లి రాజు, నడింపల్లి మహేశ్, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు,4డిసెంబర్,ప్రభాతవార్త:

మునగోడు మండలంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు.మండలంలోని పులిపలుపుల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసులకు అవసరమయ్యే మెటీరియల్‌ను ఇప్పించి ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో 20లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనానికి ,బీరెల్లి గూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ నూతన భవనానికి,కొరటికల్ గ్రామంలో 2కోట్ల 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం మండలంలోని కొంపల్లి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిసిఐ అధికారులు కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు పెడుతున్నారని



పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పత్తిని దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని ,మిషన్లపై అనుమానాలు ఉన్నాయని తెలపడంతో సిసిఐ అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు.పత్తి ట్రాక్టర్లు వచ్చిన వెంటనే దిగుమతి చేసుకోవాలని తేమ శాతాన్ని చెక్ చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా సోము లింగస్వామి

చండూరురూరల్,4డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా దోనిపాముల గ్రామానికి చెందిన సోము లింగస్వామి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బుధవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేకు రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. మండలం లోని అన్ని గ్రామాలలో యూత్ అధ్యక్షునిగా కాంగ్రెస్ కార్యకర్తలు ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండల ఎస్సీసెల్ అధ్యక్షునిగా కురుపాటి శేఖర్

చండూరురూరల్,4డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కురుపాటి శేఖర్ మండల ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షునిగా నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,నల్లగొండ జిల్లా ఎస్సీ డిపార్మెంట్ చైర్మన్ బోడ స్వామి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి,ఎస్సీ డిపార్ట్‌మెంట్,కార్పోరేషన్ చైర్మన్ నగరిగరి ప్రీతమ్‌కు, చండూరు పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించి నందుకు బాధ్యతగా కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని,పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను అన్నింటిని ప్రజల్లోకి తీసుకెళతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ,జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, అధికార ప్రతినిధి పెరిక ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు పెరిక హరిప్రసాద్, జిల్లా నాయకులు కుడుతల నాగరాజు, మండల నాయకులు పెరమాండ్ల నరేష్, తుమ్మలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన కలిగించే గోడ పోస్టర్

చండూరు,4డిసెంబర్,ప్రభాతవార్త:



మద్యం సేవించి భగవంతుడు ఇచ్చిన బతుకును బలిపెట్టవద్దంటూ వాహన దారులను అవగాహన పరిచే పలు ప్రమాద చిత్రాలతో ముద్రించిన గోడ పోస్టర్లను సమాచారహక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేయగా, నల్లగొండ డిఎస్పీ కార్యాలయంలో వన్‌టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి ,టూటౌన్ సిఐ డానియల్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకుడు,జర్నలిస్టు మహేష్‌గాద్సే, స.హా.చైతన్యవేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి శ్రీహరి, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవసారి జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్‌గా సిరిపంగి శ్రీనివాస్

మర్రిగూడ,4డిసెంబర్,ప్రభాతవార్త:

మర్రిగూడ మండల రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరిపంగి శ్రీనివాస్ రెండవసారి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు.ఈ మేరకు నల్లగొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు ఆశీస్సులతో రెండవసారి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా ఎన్నికయినట్లు,తన నియామకానికి సహకరించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఎస్సీ డిపార్ట్‌మెంట్ అండ్ కార్పోరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్‌కు ,మర్రిగూడ పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.తనపై



నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను అన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళతూ, వారికి అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరిక ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, జిల్లా నాయకులు కుడుతల నాగరాజు, మండల నాయకులు పెరుమాండ్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## జివో 317ను సవరించి బాధితులకు న్యాయం చేయాలి

...టిఎస్ యుటిఎఫ్ డిమాండ్



**చింతపల్లి,4డిసెంబర్,ప్రభాతవార్త:** జివో 317లోని నిబంధనలకు అనుగుణంగా ఉన్న భార్యభర్తలు,ప్రాధ్యన్యతా కేటగిరీలు ,పర్స్పర బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి జివో నెంబర్ 243,244,245 జారీ చేయడం పట్ల తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్)అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ మాట్లాడుతూ జివోలోని అసంబద్ధమైన నిబంధనల కారణంగా పలువురికి నష్టం వాటిల్లిందని ,వాటిని సవరించి వారికి న్యాయం చేయాలని గత 3ఏండ్లుగా పోరాడుతున్న సందర్భంలో బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధకారంలోకి వచ్చిన వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడంతో బాధిత ఉద్యోగుల్లో ఆనందం వెల్లి వెరిసిందని అన్నారు.సబ్ కమిటీలు 6 నెలలపాటు శోధించి సాధించింది ఏమిటంటే గత ప్రభుత్వం చేసిన పనిని ఆమోదించడం మినహా ఏమీ చేయలేకపోయిందని ,స్థానికత కోల్పోయివారి విషయంలో ప్రస్తావనే లేదన్నారు.గత 10 నెలలుగా ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు జివోలు చూసిన తరువాత నిస్పృహకు లోనవుతున్నారని, కాబట్టి స్థానికత ఆధారంగా బదిలీలు చేసి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సహజ వనరులపై అవగాహన అవశ్యం

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ రాష్ట్ర రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి

**కట్టంగూర్, డిసెంబర్ 4, ,ప్రభాతవార్త** ప్రకృతి సహజ వనరుల సంరక్షణ, నీరు పారిశుద్ధం, పరిశుభ్రత సహజ వనరుల సంరక్షణ అంశాలను విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ రాష్ట్ర రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్స్ పుడమి బాల నాయకులు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలో తమ సంస్థ అద్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులపై గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినదని ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలో గ్రీన్ క్లబ్బులు ఎర్త్, హెల్త్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని, వీటి ద్వారా విద్యార్థులలో వసుధైక కుటుంబం అనే భావన కలుగుతుందన్నారు. ఒకే భూమిఒకే కుటుంబం ఒకే భవిష్యత్తును భావన విద్యార్థులు కలిగి ఉంటారని వారు తెలిపారు. విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం ద్వారా పాఠశాలలో ఔషధ మొక్కలు పెంచడం, బడి తోట, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జీవ వైవిధ్యాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం తదితర అంశాలను నేర్చుకుంటారన్నారు. .ప్లాస్టిక్ వినియోగం సాధ్యమైనంతగా తగ్గించుకొవడం విద్యార్థులు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు కొంక ఆంథోని, యం.ఏ.గఫూర్, పాఠశాలలో కార్యక్రమాలు ఇన్చార్జి పంతంగి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అనుచరుల హవా

మునుగోడు,4డిసెంబర్,ప్రభాతవార్త:



రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఘన విజయం సాధించారు.తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా రాజగోపాల్‌రెడ్డి అనుచరుడు పుట్ట గిరీష్ ఘన విజయం సాధించగా, అత్యధిక మెజార్టీతో నల్లగొండ జిల్లా యూత్ అధ్యక్షుడుగా మేకల ప్రమోద్ రెడ్డి 13500 ఓట్లతో విజయం సాధించారు.మునుగోడు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అబ్బనబోయిన రాము ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, నల్లగొండ ఉమ్మడి జిఇల్లా ఎమ్మెల్యేలకు,భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,నల్లగొండ ఎంపి కుందూరు జయవీర్‌రెడ్డిలకు ,ఎన్నికకు కష్టపడ్డ ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంఘాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 4*

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం నాడు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా కల్యాణ మండపంలో దీళిదీతి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిర గాంధీ ఒక మహిళా ఈ దేశానికి గొప్ప పరిపాలన అందించింది. కాంగ్రెస్ పార్టీ మహిళా పక్ష పాత పార్టీ.మహిళల ఆర్థిక శక్తి నీ పెంచే ప్రభుత్వం ఈ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ కి 4 ఎకారల భూమి ని ఇస్తాంప్రజా ప్రభుత్వం వచ్చి ఎడాదే ఐయ్యింది మరిన్నీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అమ్మ ఆదర్శ పాఠశాలకు మీరే చెర్మన్ లు గా ఉన్నారు. సృష్టికి మూలం స్త్రీ.అమ్మ బాగుంటే అందరం బాగుంటాం,.. ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి నకిరేకల్ పిఏసిఎస్ చైర్మన్



వెంకటేశ్వర్లు స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ పి డి ఆర్ డి ఏ శేఖర్ రెడ్డి డిపిఎం మోహన్ రెడ్డి అన్ని మండలాల ఏపీఎంలో సీసీలు ఎస్ ఎస్ జి సభ్యులు పాల్గొన్నారు

# నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా రఘుమారెడ్డి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త :*

నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఏనుగు రఘుమారెడ్డి ఎన్నికయ్యారు. ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ పదవులకు నిర్వహించిన ఎన్నికల ఫలితాలను బుధవారం జాతీయ యువజన కాంగ్రెస్ బాధ్యులు ఢిల్లీలో ప్రకటించారు. ఈఎన్నికల్లో అధ్యక్షుడి పదవికోసం పలువురు పోటీపడ్డారు. సమీప ప్రత్యర్థిపై రఘుమారెడ్డి 2800 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆయన ప్రస్తుతం చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్నాడు. ఉపాధ్యక్షుడిగా చిట్యాల పట్టణానికి చెందిన పల్లపు చంద్రశేఖర్, ఎం.డి ముజాహిద్ తో పాటుగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన పున్న



అమరేందర్, ప్రధానకార్యదర్శిగా నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన పెద్దింటి అనిల్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అదే విధంగా చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా దామనూరి పృథ్వీ, ఉపాధ్యక్షుడిగా పానుగుళ్ల శివకుమార్, ప్రధానకార్యదర్శిగా రామిడి శ్రావణ్ రెడ్డి ఎన్నికయ్యారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన రఘుమారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త :*

స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురు స్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పొట్లపల్లి సురేష్ గౌడ్ గురుస్వామి బుధవారం అయ్యప్ప స్వామి 18వ మహాపడి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అయ్యప్పను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వాములు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి అయ్యప్ప స్వామి ఆశీర్వచనాలు అంద జేశారు. అయ్యప్ప స్వామి కీర్తనలు, భజనలతో ప్రాంగణమంత అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ



మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి నాయకులు మాద యాదగిరి, జడల చిన్నమల్లయ్య, ఏర్పుల పరమేష్, అంతటి నర్సింహా గౌడ్, తెల్సూరి సైదులు, గంట్ల రవీందర్ రెడ్డి, పొట్లపల్లి రవి, నీలకంఠం లింగస్వామి, సాగర్ల నాగరాజు, గోలి గణేష్, దోర్నాల రామచంద్రం, ఒర్సు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పైడి రాకేష్ రెడ్డి మంత్రికి క్షమాపణ చెప్పాలి : అలుగుబెల్లి

*కేతేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



తెలంగాణ కోసం తన మంత్రి పదవికే రాజీనామా చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపిగా రెండు సార్లు మంత్రి పదవి చేపట్టిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి పై అనుచితంగా అహంకార పూరితంగా నోటికి ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడిన మర్యాద లేని ఒకసారి ఎమ్మెల్యే అయిన పైడి రాకేష్‌రెడ్డి మంత్రికి క్షమాపణ చెప్పాలని పత్రికా సమావేశంలో టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రికి క్షమాపణ చెప్పకపోతే నిన్ను నిజామాబాద్ జిల్లాలో నీ ఆర్మూర్ నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరించారు.

## ప్రేక్షకులను అలరించిన సురబి నాటక ప్రదర్శన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త** కళలను ప్రోత్సహించడం కోసం శ్రీ శారదా విజయ నాట్యమండలి సురభి వారిచే బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో అద్భుతమైన జానపద నాటక రాజం "కాంతామతి" నాటకాన్ని ఉచితంగా ప్రదర్శించారు.నాటకాన్ని పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో వక్షించి ఎంతో ఆనందించారు.అద్భుతంగా తమ తమ పాత్రలను పోషించి ప్రేక్షకులను అలరించారు కళాకారులు.చూసిన వారంతా మళ్ళీ చూడాలని ఆకాంక్షించేంతగా లీనమైపోయారు.ప్రేక్షకుల నుండి అందిన ప్రోత్సాహాన్ని , ఉత్సాహాన్ని చూసి మరల ఇటువంటి ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# అనాథ పిల్లల కోసం విరాళా సేకరణ

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*




హెచ్‌ఐవి బాధిత అనాథ పిల్లల కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ నార్కట్‌పల్లి, మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ ఆండ్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ హెచ్‌ఐవి బాధిత అనాథ పిల్లల కోసం చేపట్టారు.వైరస్ యొక్క సవాళ్ళను ఎదుర్కొంటున్న యువత జీవితాలను మెరుగుపరచడంలో ఇది కీలకమైన చొరవ అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పరిశుభ్రత కిట్లు, పోషకమైన ఆహారం, విద్యా సామాగ్రి, వైద్య సామాగ్రి మరియు రోజువారీ వస్తువులను పిల్లలకు ఇంటవద్దకే చేర్చడం పై దృష్టి పెట్టామని, సంస్థ నిర్వాహకుల సహాయంతో పిల్లలకు మద్దతు ఇవ్వగలిగామని , కామినేని ఎడ్యుకేషన్ సొసైటీ ఇంతటి కార్యక్రమాన్ని చేపట్టినందుకు, ఇందులో తమకు పాల్గొనే అవకాశం కలిగి నందుకు గర్వంగా ఉందని వారి కళాశాల మరియు ప్రిన్సిపల్ డా॥మహేశ్‌కు వైద్యుల బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డా॥నిత్యకృష్ణ, డా॥రాధిక మిత్ర, ఇంటర్నులు మరియు పిఆర్ఓ చంద్రశేఖర్, నర్సింగ్ రావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్‌ను కలిసిన చేతన్

*కేతేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్‌ని ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా వంటలు చేతన్ కుమార్ కలిశారు. ఎర్రవెల్లి ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించినట్లు ఆయన తెలిపారు.

# కేతేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మున్నా అశోక్ యాదవ్

*కేతేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



కతేపల్లి మండల ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన మున్నా అశోక్ యాదవ్ కేతేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, న్యాయకులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*కేతేపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*



విద్యార్థి దశ నుండే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఆర్థిక క్రమశిక్షణ అలవరుచుకోవాలని సైబర్ నేరాలపై అవగాహన ఏర్పరచుకోవాలని ఎస్‌బిఐ జనరల్ లిటెరరీ కన్స్యూమర్ నల్లగొండ అడ్డు వెంకటయ్య అన్నారు. కొర్లపహాడ్ మోడల్ స్కూల్ నందు జరిగిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో అడ్డువెంకటయ్య మరియు ఆర్‌బిసి ఏజిఎం ఎస్. గోమతి పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కోర్కెలు, అవసరాలు, నామినేషన్ యొక్క ఆవశ్యకత, సకాలంలో ఋణాలు చెల్లించడం వలన కలిగే లాభాలు, సిబిల్, బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రైవేట్ వ్యక్తుల నుండి, సంస్థల నుండి రుణాలు తీసుకొని మోసపోవద్దని అన్నారు. సురక్షాభీమా, జీవన జ్యోతి, భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన లాంటి అతిచౌక ధరల్లో లభించే ఇన్సూరెన్స్ సౌకర్యం ఉపయోగించుకోవాలని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ స్వామి చిరంజీవి, కర్ణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ మరియు విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికే పెద్ద పీఠం

### విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
### దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 04 ప్రభాత వార్త:** పిఏ పల్లి మండల పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పిఏ పల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజనింగ్‌కు గురికాలేదని ఎమ్మెల్యే ఆయన అన్నారు. విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో అస్వస్థతకు గురికాగా నిన్న రాత్రి దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు అని అన్నారు.వైద్య అధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని అన్నారు.గత మూడు రోజులుగా సరైన ఆహారం తీసుకోకపోవడంతో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురయ్యారు అని అన్నారు.దేవరకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు అని అన్నారు.అనంతరం వైద్యం పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలు అడిగి తెలుసుకోవడం జరిగింది.గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని,మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సీజనల్ జ్వరాల దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం తీసుకోవడం కోసం డైట్ ఛార్జీలు, వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, శితిద్బి చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,పిఏ పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాప నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఘనపురం మాజీ పరమేశ్వర్ యాదవ్, అంగడి పేట మాజీ సర్పంచ్ వంగాల వెంకట్ రెడ్డి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, మకట్ లాల్, ఆర్డీవో రమణా రెడ్డి, డి ఎం హెచ్ ఓ హాస్పిటల్ సూపరిడెంట్ మంగ్త నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## పత్తి కొనుగోలు నిలిపివేత

*దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 04:*

దేవరకొండ మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న 5 మిల్లులలో పత్తి కొనుగోలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సిసిఐ బయ్యర్ ఎం. శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యదర్శి కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి నిల్వలు పేరుకుపోవడంతో నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు సహకరించాలని, కొనుగోలు చేసే తేదీలను ప్రకటించేంతవరకు రైతులు మిల్లుల వద్దకు పత్తిని తీసుకురావద్దని ఈ సందర్భంగా వారు తెలిపారు

## నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారులకు అభినందన

### రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ డీఎస్ చౌహన్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 4** నల్గొండ జిల్లాలో ఖరీఫ్ 2023 24 సీఎంఆర్ ను సకాలంలో నూటికి నూరు శాతం పూర్తి చేయడం ,అలాగే రబి సిఎంఆర్ ను 82 పూర్తి చేయడం, అంతేకాక 202425 ధాన్యం సేకరణను ఏలాంటి ఇబ్బందులు లేకుండా సేకరించినందుకుగాను రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ ,కమిషనర్ డి ఎస్ చౌహన్ నల్గొండ జిల్లా పౌరుసరఫరాల అధికారులను అభినందించారు. బుధ వారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల పౌరసరఫరాల అధికారులతో 2023.24ఖరీఫ్,రబి సీఎంఆర్ ,దాన్యం సేకరణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023 24 కు సంబంధించి సీఎంఆర్ డెలివరీని 15 రోజుల్లో పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. 2024 25 ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం సేకరణ లో అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది రైస్ మిల్లులను 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని, ప్రత్యేకించి ప్రైవేటు ధాన్యం కొనుగోలుదారులు, మిల్లర్స్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

# విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం





### మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 04:** గురుకుల విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. పీఏపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ లో మంగళ వారం విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై దేవరకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బుధవారం ఉదయం ఆయన పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. ఇప్పటికి రాష్ట్రంలో 950 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని తెలిపారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థ కుప్ప కూలింది అనడానికి రాష్ట్రమంతా జరిగే ఫుడ్ పాయిజన్ సంఘటనలు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 52 మంది విద్యార్థులు మరణించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. విద్యార్థులు చనిపోతుంటే ఒక్క సమీక్ష కూడా నిర్వహించకుండా విద్యార్థుల ఉసురు పోసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటికీ విద్య , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేకపోవడం అంటే విద్య వ్యవస్థను కుప్ప కూల్చడానికి కుట్ర చేస్తున్నారని ఈ విషయంపై ప్రజలు గమనించాలని తెలిపారు. కెసిఆర్ హాయంలో విద్య వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. పదేళ్ల కాలంలో గురుకులలో చదివిన వారు ఎంతో గొప్పగా ఎదిగారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయని, మార్పు అంటే విద్యార్థు లను చంపడమేనా అని ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ బిడ్డలంటే చిన్న చూపఅన్నారు. అంతకుముందు విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గం అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు, యువజన విభాగం కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు రామావత్ తులసిరాం, ఇలియాస్ పటేల్, వాడిత్య బాలు, జమీర్ బాబా, పగిడిమర్రి నాగరాజు, మైనంపల్లి ప్రవీణ్, జానీ, గుండాల వెంకట్, జగన్ తదితరులు ఉన్నారు,

## గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

### బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు

**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 04:** కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటుందని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు మండిపడ్డారు. మంగళవారం పీఏపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ కు గురై దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని నాణ్యత లేని భోజనం వడ్డించ డంతో, ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులల్లో ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థతకు గురైతే కనీసం ప్రభుత్వం విద్యార్థులను అసలు పట్టించు కోవడం లేదని,ఏమైనా సంఘటనలు జరిగితే అధికారులు స్పందించడం లేదు అంటే విద్యార్థులు ప్రాణాలు కోల్పోతేనే స్పందిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీసం సోయి లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వ్యవహార శైలి కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని ఈ సందర్భంగా వేముల రాజు డిమాండ్ చేశారు.



## యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా మూడావత్ మంగ్యా నాయక్ నియామకం

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 04** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున వెలువడిన యువజన కాంగ్రెస్ ఫలితాలలో కొండమల్లేపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండొవ సారి మూడావత్ మంగ్యా నాయక్ నియామకం అయ్యారు... అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ నేతృత్వంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకు వెళతానని నా మీద నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన మండల పరిధిలో గల నాయకులకు, కార్యకర్తలకు, వివిధ అనుబంధ సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బుధవారం ఆంజనేయ అభయారణ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన దర్శిని కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అడవులు పెంచడం ద్వారా కలిగే లాభాలను అటవీ శాఖ అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా మొక్కలను పెంచడం ద్వారా కలిగే లాభాలను చిన్నతనం నుండే నేర్చుకోవాలని భావితరాలకు శ్వాస వాయువును అందించేది అడవులు మాత్రమే అని తెలిపారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో ముందుకు పోయి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ శోభా రాణి, అడిషనల్ డి సి పి లక్ష్మీనారాయణ,ఏ సి పి లు రమేష్, రవికిరణ్ రెడ్డి,జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజరాణి , డి పి ఓ సునంద, జిల్లా అధికారులు సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# ప్రజా పాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు..

## అదనపు కలెక్టర్ వీరారెడ్డి

*భువనగిరి డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఆధర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 7 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే అట్టహాసంగా ప్రజా కళా యాత్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించడం జరిగిందని, దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పైన కళాయాత్ర ప్రతినిధులు సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్నిజిల్లా లో పర్యటించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 7 న ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పరస్పర సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. వేదికను అందంగా, ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేయాలని, విద్యార్థులు, మహిళలు, యువతను సమీకరించాలని, కళా ప్రదర్శనలకు ఇబ్బంది తలెత్తకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, కళాకారులకు తగిన వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని అన్నారు.వేదిక వద్ద అవసరమైన పక్షంలో అత్యవసర సేవల కోసం వైద్య బృందం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమై నఅన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, భువనగిరి య పి డి ఓ, శ్రీనివాస్ ,జిల్లా విద్యాశాఖ అధికారి సత్యానారాయణ, డి పి ఆర్ ఓ అరుంధతి, వైద్యా ఆరోగ్య అధికారి మనోహర్,ఎస్సీ, బీసీ, రెసిడెన్షియల్ జిల్లా అధికారులు, జయపాల్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రోటరీ క్లబ్ సహకారం

*బీబీనగర్ డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన కోసం రోటరీ క్లబ్ సహాయ సహకారాలు అందిస్తుందని న్యూ క్లబ్ జోన్ 3 చైర్మన్ డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డాక్టర్ తిరునగరి రంగయ్య జన్మదిన సందర్భంగా 23 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన సౌండ్ బాక్స్ లను బుచ్చిరెడ్డి ప్రధానోపాధ్యాయులు జి బాల్ రెడ్డి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి హనీఫ్ మేమన్, చైర్మన్ గడ్డం జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఇంటర్ క్లబ్ రిలేషన్ జోన్ 3 మాజీ అధ్యక్షులు ఫకీర్ కొండల్ రెడ్డి, క్లబ్బు సీనియర్ మెంబర్ బోయపల్లి నరసింహారెడ్డి, గూడూరు శంకర్ రెడ్డి, జి. బాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి మేలు జరుగుతుంది.

*వలిగొండ డిసెంబర్ 4 ప్రభాత వార్త :*

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి మేలుకు జరుగుతుందని ప్రజాపాలన కళాయాత్ర బృందం సభ్యులు కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. బుధవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా కళాయాత్ర బృందం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఆరోగ్యారెంటీలకు ఆర్గారంటీలు అమలు పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు ముందుకు తీసుకొచ్చి బీద ప్రజల సంక్షేమ కోసం పని చేస్తుందని, భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రోద్బలంతో మండలంలోని సంగం గ్రామం భీమ లింగం వద్ద మూసి శుద్ధికరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టడంతో స్థానిక మూసి పరివాహక ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండేందుకు స్వచ్ఛమైన సాగునీరు అందడంతో ఆరోగ్యకరమైన పంటలు పండించుకొని సుఖ సంతోషాలతో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు






# అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ

*బీబీనగర్ డిసెంబర్ 4, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని అంగన్వాడి 2 సెంటర్ లో ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ ను సూపర్వైజర్ కరుణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ పిల్లలందరూ ఒకే విధమైన యూనిఫామ్ ధరించడం వల్ల పిల్లల మనసులో ఎలాంటి తారతమ్యం లేకుండా ఒకే విధంగా ఉం టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి. హేమలత, ఎం. రజిత, టి. సరస్వతి, ఏ అనిత పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన.

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 4 ప్రభాత వార్త:*




సైబర్ నేరాల నియంత్రణ పై మండల కేంద్రంలో బుధవారం ఎస్సై కృష్ణయ్య అవగాహన కల్పించారు. యువకులు అందరూ సన్మార్గంలో పయనించాలని డ్రగ్స్ తో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

*బీబీనగర్ డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

బీబీనగర్ మండలం మహాదేవపురం లో మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ కన్నే స్వామి పడి పూజ కనుల పండువగా నిర్వహించారు



శంకర్ గురు స్వామి అధ్వర్యంలో అభిషేకం, ఊరేగింపు, నిర్వహించారు అయ్యప్ప భక్తుల ప్రతేయక్ పూజల నడుమ పడిని వెలిగించారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు శేఖర్ కుమార్ మధు శివుడు ప్రభాకర్ వెంకటేష్ రవి కృష్ణ వంశీ పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా సందీప్

*మోత్కూర్ డిసెంబర్4 ప్రభాతవార్త*

మోత్కూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా వీరసాని సందీప్ రెడ్డి గెలుపొందారు బుధవారం యువజన కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల ద్వారా ప్రకటించిన ఫలితాలలో 291 మెజార్టీతో గెలుపొంది అధ్యక్ష స్థానానికి కైవసం చేసుకున్నాడు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వీరసాని సందీప్ రెడ్డి ప్రభాత వార్తతో మాట్లాడుతూ తనఎన్నికకు సహకరించి కృషిచేసిన పైల సోమిరెడ్డికి యువజన కాంగ్రెస్ నాయకులు కార్పోతుల వెంకన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు ఎమ్మెల్యే వీర్ల అయిలయ్య తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామ్యూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి సహకారంతో తనకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# కార్యకర్తల్లో ఉత్సహ్సాం,పార్టీ నిర్మాణంపై దిశ నిర్ధేశం

## -ఉత్సహభరితంగా సాగిన సభలు

## ముగిసిన సిపిఎం జిల్లా మహాసభలు..

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడ పట్టణంలో మూడు రోజు బుధవారంతో ముగిశాయి. తొలి రోజుహనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్‌పి క్యాంపు వరకు వేలాదిమందితో మహా ప్రదర్శ నిర్వహించగా ఎర్ర చొక్కాలు, ఎర్రశారీలతోవాలంటీర్లు ప్రత్యేక అకర్షణీయంగా నిలిచారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపులో భారీ బహిరంగ నిర్వహించగా ఈ సభకు పొలిట్ బ్యూరోసభ్యులు బీవి రాఘవులు, కేంద్రకమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మిలు హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి భవిష్యత్‌లో చేపట్టనున్న ఉద్యమాల గురించివివరించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బుధవారం స్థానిక బృందావన్‌గార్డెన్‌లో జరిగిన ప్రతినిధుల సభలు పండుగ వాతావరణంలోసాగాయి. పార్టీ జెండాను సీనియర్ నాయకులు అచ్చాలు అవిష్కరించగా అధ్యక్ష ఉపన్యాసం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేశారు. జిల్లాలో పార్టీ స్థితిగతులు చేపట్టిన ఉద్యమాలు భవిష్యత్ ఉద్యమాలు గురించి వివరించారు. ప్రారంభ ఉపన్యాసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శితమ్మినేని వీరభద్రం రాష్ట్ర రాజకీయాలను వివరించారు. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, బలాబలాలు వివరించి పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సినచర్యలను దిశ నిర్ధేశం చేశారు. ఈ ప్రతినిధుల సభకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రత్యేక అహ్వానితులుగా హాజరై



ప్రసంగించారు. అదే విధంగా ట్రాప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడారు. అంతకుముందు అమరవీరులకు నాయకులకు పూలమాలలు వేసినివాళులర్పించారు. మండలాల వారీగా గ్రూప్ చర్చలు నిర్వహించారు. అనంతరం కార్యదర్శి నివేదికపై అభిప్రాయాలు సేకరించారు. అనంతరంప్రతినిధులు ఇచ్చిన ప్రశ్నలకు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర కేంద్రం నుండి వచ్చిన పరిశీలకులు ఎస్. వీరయ్య ప్రతినిధిని ఉద్దేశించిప్రసంగించారు. పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం సూచనలు చేశారు. కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, పోతినేని సుదర్శన్‌లు మాట్లాడారు. 41 మందితో నూతన జిల్లా కమటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనకార్యదర్శివర్గాన్ని ఎన్నుకొని మహాసభలు ముగిసినట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య,డబ్బీకార్ మల్లేష్, సయ్యద్, జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులునరేష్, ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ నాయకులు అంజద్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

## -నిర్వాహకులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

*-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్*

మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పరిసరాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులకందించే అహార పదార్థాల నాణ్యతపరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) న్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోసబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ మాలెంపాటి, అన్ని విభాగాల అధికారులు, మండల విద్యాధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలోహార పదార్థాల నాణ్యత, సుచీ, శుభ్రత విషయంలోరాజీ పడకుండా ప్రత్యేక కమిటీల పర్యవేక్షణలో తరచూ తనిఖీలు నిర్వహించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు సరైనపౌష్టికాహారం అందించకున్న,



వంటగది పరిసరాలు సరుకుల శుభ్రతలో నిర్వాహకులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులఅరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదే విధంగా వారికి అందించే నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు పాఠ్యపుస్తకాలుసకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఇంచార్జి ఎంపిడిఓ మాతంగి రమేష్, ఎంఇఓ బాలునాయక్, గురుకుల ప్రిన్సిపాళ్లు సుజాత, రంజితా, నరహరి, కస్తూర్భా ప్రత్యేకాధికారులు పార్వతి, నాగలక్ష్మి, అరుణ, సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు లోటస్ విద్యార్థులు

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల క్రికెట్ పోటీలకు మిర్యాలగూడ పట్టణంలోని లోటస్ విద్యార్థినిలు ఎంపికైనట్లు బుధవారం తెలిపారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన బాలికల అండర్-17 ఎస్‌జిఎఫ్ సెలక్షన్స్‌లో లోటస్ స్కూల్ విద్యార్థినిలు ఎం.బృహతి, ఎం.యోాక్ష్మలు ఎంపికైనట్లు లోటస్ స్కూల్ చైర్మన్ వరప్రసాద్, ప్రిన్సిపల్ యాదయ్యలు తెలిపారు.

# 23వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన స్థానికులు

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, డిసెంబర్ 4,*

హుజూర్ నగర్ పట్టణంలోని 23 వ వార్డు లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కాళివాసులు బుధవారం మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు. 23వ వార్డులో ఎక్కడపడితే అక్కడ కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి ఇళ్లలోకి పాములు, తేలు వంటి విష కీటకాలు వస్తున్నాయని భయం భయంగా కాలనీలో బతికే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటిని నివారించాలని కోరారు. కాలనీలో వీధి దీపాలు సరిగా వెల్లడం లేదన్నారు, దొంగల బెడద కూడా ఎక్కువగా ఉన్నందున సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వీధులను శుభ్రం చేసి, చెత్తను తొలగించాలని కోరారు. అనేక చోట్ల సీసీ రోడ్డు లేక రోడ్లన్నీ గుంతలమైన బురదమయంగా మారాయి అన్నారు. వెంటనే వార్డులో ఉన్న సమస్యలను కమిషనర్ స్థానిక మున్సిపాలిటీ పాలకవర్గం పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గోపి ,ఉపేందర్ ,కే శ్రీను, మంగయ్య, సోమయ్య, రవి, వెంకీ ,నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త



# బాలుర గురుకులంలో సబ్ కలెక్టర్ అకస్మిక తనిఖీలు

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



దామరచర్లలో గిరిజన బాలుర గురుకులంలో బుధవారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజన శాలలో వంటలను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రోజు ఇదే గురుకులాంలో టిఅర్ఎస్‌వి విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించిన నేపథ్యంలో విద్యార్థులు గ్లాసులు లేక కంచాలలో నీటిని తాగుతూ ఉండడంపై వార్డెన్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని, పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండాలని గురుకుల సిబ్బందిని అదేశించారు. అయన వెంట తహశీల్దార్ జవహర్లాల్, పంచాయతీ కార్యదర్శివాసుదేవ్‌రెడ్డి, గురుకుల సిబ్బంది ఉన్నారు.

# ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లిస్టునుప్రకటించాలని మంత్రికి వినతి

## -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ,డిసెంబర్ 4 ప్రభాతవార్త*



బిసి విద్యార్థులకు అమలు చేస్తున్న జ్యోతిబాపూలే విదేశి విద్య ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులుగత ఏడాది కాలం నుండి ఇబ్బందులు పడుతున్నారని, అట్టి ఎంపికైన విద్యార్థుల లిస్టను వెంటనే ప్రకటించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. బుధవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలోబిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బిసి విద్యార్థుల విదేశి విద్యకు సంబంధించిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అభ్యర్థుల లిస్టును తక్షణమే ప్రకటించాలని, గత ఏడాది నుండి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి విన్నవించినట్లు జీడయ్యయాదవ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గుంటూరు వాసి మృతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పరిధిలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు వాసి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన షేక్ నసీర్(42) తన స్నేహితుడు నాగబైరవు వీర సీతారామరాజుతో కలిసి హైద్రాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళ్తుండగా మిర్యాలగూడ మండడలం గూడూరు సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ అ జాగ్రత్తగా నడపడంతో కారు ట్రాక్టర్‌ను డీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నాగుల్‌మీరాకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని సోదరుడు నజీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు

# కాంగ్రెస్ పార్టీ యాడాది ప్రజా పాలనపై సాంస్కృతిక సారథి కళాయాత్ర

తుంగతుర్తి. డిసెంబర్.4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్.సమాచారపౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణతో బుధవారం మండల పరిధిలోని రామన్నగూడెం తండా. గాజుల గూడెం. దేవుని గుట్ట తండా గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో కళారూపాల ద్వారా ప్రజలకుఅవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.రైతులకు రైతు రుణమాఫీ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.2 00యూనిట్లు ఉచిత కరెంటు. ఇందిరమ్మ ఇండ్లు. యువతకు ఉద్యో గాలు. స్వయం సహాయ సంఘాలకు నిధులు ఎన్నో రకాల అభివృద్ధి పథకా లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను యాడాది ప్రజా పాలనపై సాంస్కృతిక సారథి కళారూపాల ద్వారా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ



పథకాలపై కళా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు వెంకటేశ్వర్లు. క్రాంతి కుమార్ కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్.వెన్నెల నాగరాజు.ఉదయ్. పాక ఉపేందర్.మేడిపల్లి వేణు.డప్పు శంకర్.మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధా. మల్లెపాక శిరీష.తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తా

తుంగతుర్తి డిసెంబర్ 4. ప్రభాతవార్త

తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు బుధవారం. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లా డుతు గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ మార్కెట్ ను ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. తాను వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈనెల ఏడవ తేదీన సిరి ఫంక్షన్ హాల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పాలకవర్గం ప్రమాణం స్వీకారం చేయనున్నారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ పూర్తి చేస్తున్నామని అందులో భాగంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందు వరసులో ఉంటానని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని అన్నారు ఈ సంవత్సర కాలంలో తుంగతుర్తి



నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తం 1200 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులకు ప్రాముఖ్యత ఇస్తూ తిమ్మాపురం నుండి సంగం .చిల్పకుంట్ల. నూతనకల్ వరకు రోడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేశారని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్. పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సగ్గం నరసయ్య,భూక్య మధు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్,పొలెపాక అంజయ్య,మంగళపల్లి నాగరాజు, అబ్దుల్, అందే రామ్, అశోక్ యాదవ్, అక్కినపల్లి నరేష్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోట లక్ష్మమ్మకు విప్లవ జోహార్లు

మోతె.. డిసెంబర్ 4, ప్రభాతవార్త.



..మోతె:మండల పరిదిలోని రావిపహడ్ గ్రామంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సీపీఎం మండల పార్టీ కార్యదర్శి ముల్కూర్ గోపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలసి తెలంగాణ సాయుధ పోరాటయోధులరాలు కోట లక్ష్మమ్మ దశ దిన కార్యక్రమంలో పాల్గొని విప్లవ జోహార్లు అర్పించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. కోట లక్ష్మమ్మ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులతో కలిసి సాయుధ తెలంగాణ పోరాటంలో ఎంతో ధైర్యంతో పోరాడిందని గుర్తు చేశాడు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్, రైతు జిల్లా నాయకురాలు కొప్పుల రజిత, మండల మహిళా సంఘం నాయకురాలు డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వెలుగు మధు చేగువేరా, గ్రామ కార్యదర్శి మాల్సూర్, పొడపంగి ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి సత్యనారాయణకునివాళులు

తుంగతుర్తి.డిసెంబర్ 4. ప్రభాతవార్త



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ ఇటీవల మరణి ంచడంతో బుధవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కొండగడుపుల వెంకటేష్, గోపగాని వెంకన్న గౌడ్, ఉప్పుల నాగమల్లు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర విపత్తుల నిర్వహణ అంచనా నిపుణుల బృందం పర్యటన.

మఠంపల్లి డిసెంబర్ 04 ప్రభాతవార్త:

ఇటీవల మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వరదలు వచ్చి చెరువు కట్టలు తెగి పంట పొలాలు నష్టపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు వరదలతో మండల వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు బుధవారం కేంద్ర విపత్తుల నిర్వహణ అంచనా నిపుణుల బృందం మండలంలో పర్యటించి చౌటపల్లి ఊర చెరువు మఠంపల్లి మామిళ్ళ చెరువు కట్టలు తెగి పంట పొలాలకు వాటిల్లిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ బృందం సభ్యులకు తెలిపారు వరదల వల్ల కొట్టుకుపోయిన ట్యాంకులను, రోడ్లను బృందం పరిశీలించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని వివరించారు పశువులు ,ప్రాణా నష్టం, ఆస్తి నష్టం వివరాలను బృందానికి వివరించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన సభ్యులు సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్ ,హార్టికల్చర్లలో నష్టం జరిగినట్టు బృందం అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని తెలిపారు. నిపుణుల బృందంలో పవన్ స్వరూప్ మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ ,శివ చిదంబరం సీనియర్ సైంటిస్ట్, కనుంగో చీఫ్ సైంటిస్ట్ ,అజయ్ చౌరస్య చీఫ్ సైంటిస్ట్, కె విజయకుమార్ ఈఎన్సీ ఇరిగేషన్, షేక్ ఇమామ్ పంచాయతీరాజ్, ఎస్ఎం సుభాని అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రచన అర్బన్ సెక్టార్ ,సభ్యులు శాఖల వారీగా మండలంలో లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య, ఆర్టీవో కోదాడ సూర్యనారాయణ, ఆర్డీఓ హుజూర్నగర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ హుజూర్నగర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రామకిషోర్ ,ఆర్ అండ్ బి డి పవన్ ,తాసిల్దార్ మంగ రాథోడ్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.




## గానుగుబండ వాసి నాగరాజు ప్రభుత్వ డాక్టర్ గా ఎంపిక.

తుంగతుర్తి డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని గానుబండ గ్రామానికి చెందిన ఎనగందుల నాగరాజు ఇటీవల ప్రకటించిన డాక్టర్ పోస్టుల్లో డాక్టర్ పోస్టుకు ఎంపి కయ్యాడు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులో నియామక పత్రం అందుకున్నాడు. ఈయన ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాలలో 8 నుండి 10వ తరగతి వరకు మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ విద్య సర్వేల్లో చదివాడు. అనంతరం ఎంసెట్ వ్రాసి మంచిర్యాకుతో మేడ్చల్ లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశాడు. అనంతరం కాంట్రాక్ట్ డాక్టర్గా విధులు నిర్వహిస్తూ నూతనకల్లు. ఏరియా ఆసుపత్రితో పాటు మోతేలో పనిచేస్తున్నాడు ప్రస్తుతం ఈయన నాగారం పీహెచ్సీ లో డాక్టర్ గా విధుల్లో చేరాడు డాక్టర్ గా ఎంపిక కావడం పట్ల మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు

## ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతుల్ని ఆదుకోవాలి

నాగారం డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఎస్పీ కాలువ ద్వారా సాగునీటిని సకాలంలో విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పేరాల వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాల్వ ఆయకట్టు రైతులు 90 శాతం ఎస్సారెస్పీ కాలువ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు.సాగు సమయం దగ్గర పడుతున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైతులకు సకాలంలో ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీటిని అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోయిన సాగు సీజన్లో సమయానికి ఎస్సారెస్పీ కాలువ నీళ్లు అందకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కుజ ఎల్లేష్

మద్దిరాల/ డిసెంబర్ 4: ప్రభాత వార్త



: తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మద్దిరాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుజా ఎల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ విజయంతో నన్ను గెలిపించిన మద్దిరాల మండల యువజన కాంగ్రెస్ నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు యూత్ నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

## సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాగరాజు గౌడ్

మోతె.. డిసెంబర్ 4 ప్రభాతవార్త.



.తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన గునగంటి నాగరాజు గౌడ్ సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కి , గ్రామ శాఖ నాయకులకు , యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని ఎంపీడీవో యూన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈనెల 7 నుండి 8వ తేదీ వరకు నిర్వహించి ఇందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను 10,11,12 వ తేదీల్లో మండల స్థాయి తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ఆవరణలో ఆడించి అందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు .పుట్బాల్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, కబడ్డీ సీనియర్స్ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వాలీబాల్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ అండర్ 18 అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్, ట్రై అదాలిన్ కిడ్స్, జావెలిన్ జూనియర్ బాయ్స్



అండ్ గర్ల్స్, వయస్సు 14 నుండి 20 సంవత్సరాలు, సీనియర్ మేన్స్ అండ్ ఉమెన్స్ ఓపెన్ కేటగిరి 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్ షాట్ ,పుట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు అని ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ఎంఈఓ. మాలతి , ఎంపీఓ వెంకటేశ్వర్లు ,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, రమేష్ రెడ్డి, కవిత, రామ్మోహన్ ,ధనలక్ష్మి, పాల్గొన్నారు

## సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

*ఆలేరు డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

డిసెంబర్ 15 ,16 ,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చెయ్యాలి అని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల నిర్వహిస్తున్న సందర్భంగా జన జాతర బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య , జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్ మండల కమిటి సభ్యులు సంగీ రాజు, మిట్ట శంకరయ్య, యాదగిరి, గ్యర భాస్కర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు సస్పెండ్.

*మఠంపల్లి డిసెంబర్ 04 (ప్రభాతవార్త):*

మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకెళ్తే మఠంపల్లి మండలంలోని మట్టపల్లి కి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో స్థిరపడగా వారికి చెందిన కారు మట్టపల్లిలో ఉండడంతో దానిని సొంత అవసరాల కోసం వాడుకుంటూ బాధితులను బెదిరించడంతో వారు ఐజి కి ఎస్పీకి ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఎస్సై రామాంజనేయులు పై అధికారులు విచారణ చేపట్టారు దీంతో ఆయన చేసిన అక్రమాలు వెలుగులోకి వచ్చాయి పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నాడని సమాచారం అదేవిధంగా ఒక మహిళను మోసం చేసినట్లు విచారణలో వెల్లడి గతంలో సూర్యాపేట జిల్లా అనంతగిరి నల్గొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలపై సస్పెండ్ గురయ్యాడు



## రోడ్ ప్రమాదంలో మహిళ మృతి

*హుజూర్ నగర్ టౌన్, (ప్రభాత వార్త, డిసెంబర్ 4,*

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన జింకల లింగమ్మ(53) గ్రామంలోనే నివసిస్తూ కూలీ పనుల కోసం ప్రతి రోజు హుజూర్నగర్ వచ్చి వెలుతుంది. ఇదే క్రమంలో ఈ నెల 2 న రోజూ లాగానే కూలీ పని ముగించుకుని హుజూర్నగర్ నుంచి ఇంటికి వెళుతూ గ్రామానికి చెందిన పారుపల్లి రమేష్ ని లిఫ్టు అడిగి బైక్ ఎక్కింది . బైక్ పై వెళుతుండగా లింగగిరి గ్రామ సమీపంలో రమేష్ బైక్ ను వేగంగా నడపడంతో లింగమ్మ బండిపై నుండి క్రింద పడి తలకు బలమైన తీవ్రమైన గాయాలు అయ్యాయి. దీంతో పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా బ్రైన్ డెడ్ అయి బుధవారం మృతి చెందింది. మృతురాలి కుమార్తె జింకల తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చల్లూరు శివాలయంలో అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు

*రాజాపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శివాలయంలో బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. గురుస్వామి సత్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా అయ్యప్ప మాలధారణ భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణ భజనలతో ప్రాంతమంతా మార్మోగింది.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. డిసెంబర్ 04 (ప్రభాతవార్త):*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు బుధవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు , నిర్వహించారు . స్వామివారి కళ్యాణ ాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నరేష్ సస్పెండ్

*ప్రభాత వార్త:పాలకవీడు*

పాలకవీడులో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నరేష్ ను సస్పెండ్ చేస్తూ సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవీడులో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నరేష్ కోదాడ పట్టణంలో నివసిస్తున్నాడు. ఆయన నివసించే ప్రాంతంలోనే అనంతగిరి పోలీస్ స్టేషన్లో రైటర్ గా పనిచేస్తున్న వీరబాబు నివసిస్తున్నాడు. ఇద్దరి మధ్య గత కొంతకాలంగా వివాదం జరుగుతుంది. ఇదే విషయంలో నరేష్ డ్యూటీ పై వెళ్లి వస్తున్న వీరబాబుపై కానిస్టేబుల్ నరేష్ దురుసుగా ప్రవర్తించి భౌతిక దాడి చేశాడని వీరబాబు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో గత వారం క్రితం ఫిర్యాదు చేశాడు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేసి క్రమశిక్షణ చర్యలో భాగంగా నరేష్ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను సత్కరించిన అధ్యక్షురాలు

*రాజాపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

టిఆర్ఎస్ పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ను టిఆర్ఎస్ రాజపేట మండల మహిళా విభాగ0 అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి శాలువాతో సత్కరించారు. బుధవారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం గురుకులాల బాట కా ర్యక్రమంలో భాగంగా రాజపేటకు వచ్చిన సందర్భంగా స్వాగతం పలుకుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, నాగిర్తి గోపి తదితరులున్నారు.



## బంగ్లాదేశ్ సంఘటనపై రాజాపేటలో నిరసన

*రాజాపేట, డిసెంబర్ 4 (ప్రభాతవార్త).*

బంగ్లాదేశ్లో సంఘటనపై రాజాపేట లో బుధవారం కొద్దిసేపు వ్యాపార సంస్థలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. మార్త జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగము అధ్యక్షులు నంగునూరు రాజు, మండల కోశాధికారి గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి బెజగం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు... చిన్మయి కృష్ణ దాస్ ని విడిపించడానికి అవసరమగు భారత ప్రభుత్వం దౌత్యపరమైన చర్యలను చేపట్ట వలసిందిగా కోరారు . హరే రామ హరే కృష్ణ భక్తబృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ, ముఖ్య అతిథి బూర్గు శేఖర్ రెడ్డి , మహంకాళి నర్సింహులు, కృష్ణ, మల్లేశం, రామచంద్రం, హరినాథ్, ఇంద్రారెడ్డి, సిద్దు, అంజా బాయ్, జయమ్మ, భారతమ్మ, నిర్మల, కవిత కావ్య వీరమని మరియు బేగంపేట ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ గవర్నర్ వర్ధంతి వేడుకలు..

*. ఆలేరు డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

ఆలేరు పట్టణ కేంద్రంలోని వాసవి వరవతి సంఘం ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దావకానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్, వాసవి వరవతి సంఘం కోశాధికారి కస్తూరి వెంకటేష్ ,ఉపాధ్యక్షులు సముద్రాల రవి, చొల్లేటి కనక భూషణం ,తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేసిన ఈశ్వర్ రెడ్డి

*తుర్కపల్లి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త)*

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన తాటికొండ మల్లయ్య చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు.మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో గ్రామస్థుల సమాచారంతో తెలుసుకున్న పాషా ప్రాపర్టీ ఎం.డి ఈశ్వర్ రెడ్డి మృతుని కుటుంబానికి అంత్యక్రియల కోసం10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో బూర్గు మధుసూదన్ రెడ్డి, బూర్గు ఉపేందర్ రెడ్డి, గుజ్జుక బాలకృష్ణ, నాగాయపల్లి శివరాములు,మాజీ సర్పంచ్ పల్లె కిష్టయ్య, గడ్డమీది బాలకృష్ణ, జంగా అంజి రెడ్డి, గుజ్జుక మహేష్, జంగా నరేందర్ రెడ్డి, పాలకోరు మహేందర్ రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల స్థాయి తెలుసుకునేందుకు నేషనల్ స్థాయి మాస్ ఎగ్జామ్

*మేళ్లచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేళ్లచెరువులో గల కృషి ఉన్నత పాఠశాల, అభ్యాస్ ఉన్నత పాఠశాల మొత్తం మీద మండలంలో 3పాఠశాలల్లో నేషనల్ ఎఛీవ్‌మెంట్ సిస్టమ్ కార్య క్రమంలో భాగంగా విద్యార్థుల స్థాయి తెలుసుకునేందుకు 3వ తరగతి, 6వతరగతి, 9వ తరగతి విద్యార్థులకు మాస్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మూడు పాఠశాలల్లో జరుగుతున్న మాస్ ఎగ్జామ్‌ను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని మూడు పాఠశాలల్లో మాస్ ఎగా ్జమ్‌ను నిర్వహిస్తున్నామని, ఇది దేశమంతటా ఒకేరోజు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బాణోతు రాములునాయక్, పోశం వెంకటరెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, చందా శ్రీనివాసరావు, దేవరాజ్‌తోపాటు ఉపాధ్యాయులు, అబ్జర్వర్లు, విద్యాశాఖ సిబ్బం ది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీస్వయంభు సన్నిధిన హుండీ లెక్కింపు

## - రూ.2 లక్షల 8వేల 705లు రాబడి

*మేళ్లచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమంలో హుండీల ద్వారా రూ. 2 లక్షల 8వేల 705లు రాబడి వచ్చింది. కార్తీకమాస 30రోజుల అభిషేక టిక్కెట్ల ద్వారా రూ.2 లక్షల 5వేల 402లు రాబడి వచ్చింది. మొత్తం మీద రూ.4 లక్షల 14వేల 104లు రాబడి వచ్చిందని, ఇట్టి రూపాయలను బ్యాంకు ఖాతాలో జమ చేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ దేవాదాయశాఖ అధికారి ఏడుకొండలు, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, చినపంగు చినబాబు, కాకునూరు భాస్కర్‌రెడ్డి, కొప్పురావూరి పూర్ణచంద్రరావు, కటకం కేశవరావు, ఆరేటి వెంకటలక్ష్మి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్‌కు చెందిన మహిళ భక్త బృందంతోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటిల సభ్యులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శివపార్వతుల సన్నిధిన వైభవంగా సుదర్శన హోమం

*మేళ్లచెరువు డిసెంబర్ 4 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా గ్రామం నుంచి రాష్ట్రం వరకు, దేశం వరకు ప్రజలంతా మంచి ఆరోగ్యములతో, సుఖ సంతోషాలతో దీవించాలని, గ్రామ స్థాయి నుంచి మంచి అభివృద్ధి చెందాలని కోరుతూ సుదర్శన హోమం, గణపతి హోమం, అభిషేకములు, బిళ్వ అర్చనలు, కుంకుమ పూజలు, హారతులు, అనేక ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, అర్చకులు, ధర్మకర్తల పాలకవర్గం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ పట్టణ ఓ బి సి పట్టణ అధ్యక్షుడిగా పుప్పాల రవికుమార్ నియామకం

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, డిసెంబర్ 4,*



హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షుడిగా పుప్పాల రవికుమార్ నియమిస్తూ కాంగ్రెస్ ఓబీసీ విభాగం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు శెట్టి రామచంద్రరావు హుజూర్నగర్ పట్టణంలో బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శెట్టి రామచంద్ర రావు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన అభివృద్ధిలో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు అన్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పుప్పాల రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఓబీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ సహకారంతో ముందుకు కొనసాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవాలయ చైర్మన్ ఇరిగెల పొలిరెడ్డి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, కొట్టు శేఖర్, ఏపూరి సందీప్, నందిగామ కరుణాకర్, ముడెం సాయి కిరణ్ రెడ్డి, కీర్తి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాపాడేందుకు దేనికైనా సిద్ధం

*గరిడేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

:పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కాపాడేందుకు దేనికైనా సిద్ధమని సిఐటియు జిల్లా కార్యదర్శి నిర్మాత వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన గడేపల్లిలోని మేదరమెట్ల సీతారామయ్య భవన్లో బుధవారం జరిగిన సి ఐ టి యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రిటిష్ కాలం నుంచి నేటి వరకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి పాలకులు కార్మిక చట్టాలను తగ్గించి లేబర్ కూడా తెచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలు వచ్చేందుకు కార్పొరేట్ ఖజానాను నింపేందుకు పనిచేస్తుందని ఈ విధానాలతో కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్లకు చేయూతనందించే విధంగా మోడీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడాన్ని ఆయన తప్పు పట్టారు. మోడీ మూడవసారి అధికారులకు వచ్చిన అనంతరం మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వ్యవసాయ నల్ల చట్టాలను కొనసాగిస్తూ లేబర్ చట్టాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే కార్మికుల వేతన సవరణ సంబంధాన్ని అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తుందని విమర్శించారు. . గ్రామపంచాయతీ కార్మికులకు కేటగిరి వారీగా వేతనాలు అందించాలని ఆయన కోరారు. ఈనెల 7వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా వర్క్షాప్ ఉంటుందని తెలిపారు. రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేపడతామని తెలిపారు సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, రణపంగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# హుజూర్ నగర్ వార్త

# షరతులు లేకుండా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలి

## - రైతుసంఘం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*



రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి రహదారిపై, ఖాళీ ప్రదేశాల్లో ఆరబోసుకోగా అనేకచోట్ల వర్షాలు పడి ధాన్యం తడిచిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షం వచ్చినప్పుడు రక్షణ కోసం టార్పాల్ పట్టాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతుల వద్ద నుంచి తడిచిన ధాన్యం కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

## - బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరమళ్ల సుందరయ్య

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ అనుబంధ యూత్ విభాగం మండల అధ్యక్షుడు వీరమళ్ల సుందరయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన చదువులు అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో సక్రమంగా మెను అందటం లేదని అన్నారు. సొంత భవనాలు లేని గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగాఉన్న గురుకుల పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయు విద్యార్థి సంఘం నాయకులు వెంకటేష్‌గౌడ్, అబ్బిమళ్ల నాగరాజు, తోట భిక్షం, శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన కుక్కడపు మహేష్ గౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు మహేష్ గౌడ్ రెండవసారి ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఎన్నికల్లో భాగంగా కుక్కడపు మహేష్ గౌడ్ 1476 ఓట్లతో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. మొత్తం 13 మంది ఈ ఎన్నికల్లో పోటీ చేయగా మహేష్ గౌడ్ మంచి మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకత్వంతోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు, యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాని ఆయన అన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త

మహిళలు అర్థికంగా ప్రగతి సాధించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రూ.1.50 కోట్లు, వీధి వ్యాపారులకు మంజూరు అయిన రూ.25.50 లక్షల చెక్కులను ఆయన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆది పరాశక్తి అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే ప్రతి కుటుంబం ప్రగతి సాధిస్తుందన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, వీధి వ్యాపారులకు అందించిన ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. అనంతరం పారిశుద్య కార్మికులకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, అంతటి విజయలక్ష్మి, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, పోలోజు శ్రీధర్, తాడూరి శిరీష పరమేష్, సుల్తాన్ రాజు, సందగళ్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగోని లక్ష్మణ్, కాంశెట్టి శైలజా భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, కాంగ్రెస్ నాయకులు ఉబ్బు వెంకటయ్య, పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మెప్మా టిఎంసి బి.కవిత, ఆర్‌పిలు, సంఘం సభ్యులు, పట్టణ ప్రముఖులు, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో కుంకుమార్చన

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక కుంకుమార్చన, సహస్ర నామార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వల్లూరి శివప్రసాద్ శర్మ, సిబ్బంది సత్తిరెడ్డి తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం వీసం నర్సిరెడ్డి-నిర్మల దంపతుల కుమారుడు వీసం సునిల్‌రెడ్డి-కావ్య దంపతుల 5వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా, పత్రి నర్సింగ్ సతీష్‌గౌడ్-రజితల దంపతుల కుమారుడు జీవన్‌సాయి జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కదారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్, బొడ్డు సంజీవరెడ్డి-నిర్మల తదితరులున్నారు.



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన చింతల కైలాష్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్-17 క్రికెట్ పోటీల్లో శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన చింతల కైలాష్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ జి.శ్వేత కైలాష్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో సైతం తమ ప్రతిభను కనపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిఈటి శ్రీశైలం తదితరులున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు, ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో జర్నలిస్టులకు ఉపయోగపడేలా ఉండే ది ప్రెస్ క్లబ్‌కు భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ బుధవారం ది.ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులకు వేర్వేరుగా విన్నవించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాటా ్లడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో ప్రెస్ క్లబ్‌కు సొంత భవనం ఉండాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఉమ్మడి జిల్లాలో ఉన్న టోల్‌ప్లాజాల వద్ద జర్నలిస్టుల కార్లకు ఉచిత ప్రవేశాలను కల్పించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి తమకు తెలియపర్చాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరి రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు సామిడి రాఘవరెడ్డి, దొడ్డి రాములు, ముత్యాల హన్మంతరెడ్డి, పిసాటి నాగరాజురెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దోనూరి జగన్‌రెడ్డి, బొమ్మ మల్లేశం, ఎర్రసాని సతీస్‌కుమార్, కుమార్, ఊదరి శ్యామ్‌సుందర్, లింగా నాయక్, బోదుల నరేష్, ఆరుట్ల శంకర్, పల్లపు కృష్ణ, ఊదరి స్వామినాథం, ఆరుట్ల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్‌కుమార్, తానేశ్వర్, భగవత్, శ్రీను తదితరులున్నారు.



## విద్యార్థి దశలోనే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహ కలిగి ఉండాలి

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త




విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, యా దయ్యాలు అన్నారు. పట్ట ంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం స్మార్ట్ లివింగ్ ప్రొగ్రాంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎజిఎం సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు వాహనానలు ఇవ్వ వద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇంచార్జీ వెంకట్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేతా, జోనల్ పీఈటి అయోధ్య, డీన్ దుర్గా ప్రసాద్, ఎఓ గోపి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## నేడు పంతంగిలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్, 4 ప్రభాతవార్త



సహస్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ నెల 5న పంతంగి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్, హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥చినుకని శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల్లో కంటి చూపును మెరుగు పర్చాలన్న లక్ష్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కంటి పరీక్షల సందర్భంగా అవరమైన వారికి కంటి అద్దాలు, మందులతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లను చేయించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

రాజాపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాజపేటమండలం పుట్టాగూడెం తండాలో భూక్యా విఠల్ నాయక్ అనారోగ్యం కారణంగా చనిపోగా కుటుంబానికి బుధవారం యా దాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్య క్షులు మూడవత్ రాంజీ నాయక్ 50 కిలోల బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, గ్రామ శాఖ అద్యక్షులు నరసింహా నాయక్, రమేష్ నాయక్ చందు నాయక్ రవి నాయక్ శ్రీకాంత్ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## మహిళలపై దాడులు,అత్యాచారాలు నియంత్రించాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త,

డిసెంబర్ 4, దేశంలో రోజురోజుకు మహిళల పై జరుగుతున్న దాడులు అత్యాచారాలను అరికట్టాలని 5వ జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకట చంద్ర అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం ఇందిరాల త్రివేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తంగేళ్ల వెంకట చంద్ర మాట్లాడుతూ లాటిన్ అమెరికా దేశంలో 1960 లో నియంత రాపిల్ ట్రాకు పాలనకు వ్యతిరేకంగా విరాటన్ అను సోదరీమణులు ఉద్యమించిన కారణంగా ఆ మహిళను గొంతుకోసి హత్య చేయడం జరిగిందన్నారు. 1981 అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం స్ఫూర్తితో 1999 నవంబర్ 25 న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం ప్రకటించడంజరిగిందన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై దాడులు దౌర్జన్యాలు, పసిపిల్లల అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి నిమిషం మహిళలు ఏదో రకమైన హింసకు గురి అవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న




దాడులు రోజుకు 86 గా ఎన్ సి ఆర్ బి నివేదికలే చెబుతున్నాయన్నారు. భారతదేశం మహిళలకు భద్రత లేని దేశంగా ప్రపంచ దేశ జాబితాలో చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్న అంశం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు బేటీ బచావో, మహిళా రక్షణ పేరుకే చెబుతూ వారిపై దాడులు చేస్తున్న వ్యక్తులకు బాసటగా నిలుచుట చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల పని చేస్తున్న ప్రదేశాలలో సుప్రీంకోర్టు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్న ప్రభుత్వాలు ఆదేశాలను ఆచరణలో పెట్టటం లేదని ప్రభుత్వమే మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సూరేపల్లి యూన్సీ, బుద్ధ ప్రియాంక, రేణుక శిరీష, లక్ష్మి, రేష్మి, శైలజ, సావిత్రి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## దివ్య జీవన సంఘం కమిటీల రాజపేట వాసులకు చోటు.

రాజాపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త.



యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శివానంద ఆశ్రమానికి అనుబంధంగా ఉండే దివ్య జీవన సంఘంను ఏర్పాటు చేయడానికి జనరల్ బాడి సమావేశంలో సభ్యులందరూ కలిసి కమిటీ ఏకగ్రీవ ఎన్నుకోగా రాజపేట మండల వాసులకు చోటు కల్పించారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం దివ్యజీవన సంఘం గౌరవాధ్యక్షులుగా విష్ణు దేవానంద సరస్వతి ని, అధ్యక్షుడుగా బత్తిని కృష్ణ ఉపాధ్యక్షులుగా ఇప్ప రాజాయ్య, మహేశ్వరం దయాకర్ , ప్రధాన కార్యదర్శి తోట సత్యం , కోశాధికారిగా చెడదీవు సత్యనారాయణ ని, సహాయ కార్యదర్శిగా బూరుగు సంతోష్ రెడ్డి ని, కార్యవర్గ సభ్యులుగా మార్గం సుధాకర్, చుక్కల రాము, కొంగరి పురుషోత్తం, బేతి శ్రీధర్, ఆరెల్ల చంద్రయ్య, కూరెళ్ళ బాలచారి, శ్రీశైలం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. వారికి పలువురు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

కేసముద్రం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీం పని చేస్తున్నదని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాలలో, బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురి చేసినా, వేధించి ఇబ్బందికి గురిచేసినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. చిన్నచిన్న విషయాలకే బాలికలు ఆవేదనకు గురికావద్దని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని కోరారు. మహిళలకు, బాలికలకు ఆపద సమయంలో ఎలాంటి సహాయం కావాలన్నా షీ టీం వాట్సాప్ నంబర్‌కు (8712656935) సమాచారమివ్వాలన్నారు. మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని అన్నారు. ప్రయాణాలు చేసేటపుడు టి-సేఫ్ యాప్ ఉపయోగించాలని, దాని వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తుల ద్వారా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత, కుటుంబ సమాచారం, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పెట్టవద్దన్నారు. మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడితే టోల్‌ఫ్రీ నంబర్ 1930, ఇతరత్రా ఎలాంటి సమస్యలు ఎదురైనా డయల్ 100లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో పిసి సుప్రజ, షీటీం సిబ్బంది అరుణ, రమేష్, స్కూల్ హెచ్ఎం నవీన్, పాఠశాల ఛైర్మన్ శిరీష, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కేసముద్రం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

వసతి గృహాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ కోరారు. మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందం బుధవారం సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవే క్షణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఫుడ్ పాం ఇజనింగ్‌కు గురైన వారికి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బానోతు సింహాద్రి, భూక్య రాజేష్, చరణ్ పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో కస్తూర్బా విద్యార్థులక్కు అవగాహన సదస్సు

కొత్తగూడ డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని పోలారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ అమ్మాయిని రక్షించండి అమ్మాయిని చదివించండి బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వినియోగము చేసుకోవాలని నేడు అమ్మాయిలకు, మహిళలకు రోజు రోజుకు వారిపై లైంగిక వేదింపులకు, హింసకు గురి అవుతున్నారని వారికి రక్షణ కరువైందని అమ్మాయిలు వారికి వారు సమస్యలను పరిష్కరించే విధముగా తల్లి తండ్రులు, సమాజం వారిని గుర్తించే విధముగా మలచుకోవాలని తల్లి తండ్రులు ఆడపిల్ల అంటే గర్వముగా చెప్పుకునే విధముగా పేరు తీసుకురావాలని తెలియచేయడము జరిగింది బాల్య వివాహాలు గురించి, మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100, 1930 గురించి చెప్పడము అయినది. ఈ కార్యక్రమం లో తాత్కాలిక ప్రిన్సిపల్ లలిత గారు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి గా సిద్దబోయిన సంజీవ్.

కొత్తగూడ డిసెంబర్ 3 ప్రభాత వార్త



: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహ సభలమ హబూ బాబాద్ జిల్లా సమన్వయ ఇంచార్జి గా జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన సిద్దబోయిన సంజీవ్ ను నియామకం చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య ప్రకటించారు. సిద్దబోయిన సంజీవ్ ఉమ్మడి రాష్ట్రం లో ఏర్పాటు నుంచి తుడుందెబ్బ కార్యకర్త గా నాయకునిగా చురకైన పాత్ర పోషిస్తూ సంఘ నియమావలికి కట్టు బడి పని చేస్తూ వస్తున్నందున ఆయన గత 27 ఏళ్లుగా తుడుందెబ్బ నిర్మాణంలో పని చేస్తూ ఆదిలాబాద్ బాద్ నుండి శ్రీకాకుళం వరకు సుపరిచితునిగా ఉంటూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ లో కొనసాగుతున్నందున ఆయనకు ఈ బాధ్యతలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికను ఉద్దేశించి సంజీవ్ మాట్లాడుతూ తన పై పెట్టిన ఈ బాధ్యతను సక్రమంగా వినియోగం చేసుకుంటూ ఉద్యమ నిర్మాణానికి కట్టుబడి పని చేస్తానని రాష్ట్ర నాయకత్వంకు నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను అని తెలిపారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వల్లపు రమేష్ నియామకం

తుర్కపల్లి ,డిసెంబర్ 4 ప్రభాతవార్తతుర్కపల్లి



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లెపు రమేష్ ను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆయనను సన్మానించారు

## మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన : సీఐ బాబూరావు

కొత్తగూడ డిసెంబర్ 4 ప్రభాతవార్త :

డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆదేశాల మేరకు సిఐ బాబురావు గారు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత మరియు నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, ఆర్ఓపి మరియు కల్వర్ట్ చెకింగ్ చేయడం జరిగిందనా న్నారు. సంఘవిద్రోహులు మరియు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన : సిఐ బాబురావు ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరియు ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు వారు ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని సిఐ బాబురావు గారు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడిన సీఐ గారు, గ్రామస్తులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించిన మరియు గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ శక్తికి మించిన శక్తి విశ్వంలోనే లేదు

**...మహిళల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**...మహిళలకు నెలకు 2500 ఇచ్చే హామీపై కట్టుబడి ఉన్నాం**

**..బెల్టు షాప్ నిర్మూలించే బాధ్యత మహిళదే**

**...5లక్షలతో మహిళాశక్తి క్యాంటీన్‌ల ఏర్పాటు**

**...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

*మునుగోడు,4డిసెంబర్,ప్రభాతవార్త:*

స్త్రీ శక్తికి మించిన శక్తి విశ్వంలోనే లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సెర్ఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని 6 మండలాల్లో 1692 మహిళా సంఘాలకు 15కోట్ల 20లక్షల బ్యాంకు లింకేజి రుణాలు,6 మండలాల్లోని 1184 మహిళా సంఘాలకు 17కోట్ల 32 లక్షల రుణాలను ప్రభుత్వం తరుపున రాజకోపాల్‌రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ పిల్లలు ప్రాణాలు వదులుకుంటుంటే చలించి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు.




పేద ప్రజలు,మహిళలు,బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు.కానీ 10 సంవత్సరాలలో ఎవరి బతుకులు బాగుపడలేదని అన్నారు.మీ అందరి ఆశీర్వాదంతోనే తాను అసెంబ్లీలో అడుగుపెట్టానని అన్నారు. మహిళ శక్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.మహిళలకు అండగా ఉండాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.మహిళలకు ఎంత చేసినా తుక్కువే అని అన్నారు.నూటికి నూరు శాతం పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించేఉ బాధ్యత మాదేనని, కుటుంబంలో మహిళ బలంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం బాగుంటుందని అన్నారు.మహిళలకు నెలకు 2500 ఇచ్చే హామీపై కట్టుబడి ఉన్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన

ఆర్థిక విధ్వంసం వల్ల కొంత ఆలస్యమవుతుందని ,కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీఅని,ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు.మేము పదేళ్ల ఓపికపట్టాం కనీ బిఆర్ఎస్ నాయకులు ఒక సంవత్సరానికే ఎగిరెగిరి పడుతున్నారన్నారు.మహిళలను కోటీశ్వరులను చేసేవరకు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాల్లో బెల్టు షాపులను మూసివేసే బాధ్యత మహిళలు తీసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలే ముందున్నారన్నారు.మహిళా క్యాంటీన్లకు ప్రభుత్వం 5 లక్షల రూపాయల రుణ సదుపాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ డిఆర్‌డిఏ పిడి శేఖర్‌రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్‌డిఏ పిడి నాగిరెడ్డి,చండూరు ఆర్డీవో శ్రీదేవి, డిపిఎం రామలింగయ్య,ఎంపిడివో విజయభాస్కర్,నియోజకవర్గంలోని వివిద మండలాల ఏపిఎంలు దాసరి మైసేశ్వర్‌రావు, కె.వినోద్‌కుమార్,ఏ.పుల్లయ్య, జి.యాదయ్య, పి.ప్రభాకర్, ఇస్లావత్ హరినాయక్ ఎమ్మెస్ అధ్యక్షురాలు రుక్మిణి, డిఎంజి శ్రీనివాస్,ఆర్ఐ నాగరాజు, సిసిలు పి.అంజ య్య,సి.శ్రీనివాస్,ఎస్.శంకర్,శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు రమేష్, కళ్యాణి, ఎమ్మెస్సీ ఆపరేటర్ దుర్గ అకౌంటెంట్ రాణి,వివోఏలు,మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న యాదాద్రి పవర్‌ప్లాంట్ రెండో యూనిట్ ప్రారంభించనున్న సిఎం

**-పవర్‌ప్లాంట్ పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్ట్ 2వ యూనిట్‌ను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 7న రానున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తెలిపారు. నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల్లో



అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 4,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణ కార్యక్రమాలు జరుపుకుంటున్న వైటిపిఎస్‌లో ఇప్పటికే రెండు యూనిట్లు పూర్తి కాగా, మరో మూడు యూనిట్లు వచ్చే ఏడాది నాటికి పూర్తి చేసేందుకు అధకారులు వేగవంతంగా పనులు జరుపిస్తున్నారు. ప్రారంభమైన రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం చేసి జాతికి అంకితం చేసేందుకు ముఖ్యమంత్రి వస్తున్నట్లు తెలిపారు. బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు, ప్లాంట్ అధికారులతో కలిసి యాదాద్రి పవర్‌ప్లాంట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ప్లాంట్‌లో ప్రారంభోత్సవ స్థూపం ఏర్పాటు, హెలిపాడ్ నిర్మాణం, పర్యటనలో అనుసరించాల్సిన విధానాలపై అధికారులతో చర్చించారు.అయన వెంట జెన్కో, బిహెచ్ఇఎల్ అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్దితో వ్యవహరిస్తుంది: ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నిరిష్ట కార్యాచరణ ప్రణాళికతో ఉద్యోగాలుకల్పించడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గ్రూప్-4 కింద నియమితులైనఉద్యోగాలకు పెద్దపల్లి జిల్లాలో నియమాక పత్రాలు అందుకునేందుకు ఏర్పాటు చేసిన బస్సును బుధవారం అయన జెండా ఊపి ప్రారంభించారు.యువ వికాసం పథకం కింద వివిధ నోటిఫికేషన్ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది లోపు పలు శాఖల్లో 55,143 ప్రభుత్వఉద్యోగాలను భర్తీ చేసిందని, అందులో భాగంగానే 8,143 గ్రూప్-4 ఉద్యోగ నియామక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం అందించనున్నట్లుతెలిపారు.ఈ కార్యమ్రంలో తహశీల్దార్ హరి బాబు, మండల విద్యాధికారి బాలునాయక్, పిడి కన్నెబోయిన వెంకటే శ్వర్లుయాదవ్, కోట శ్రీనివాస్‌రావుతదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనానికి బియ్యం కొరత..!

**ఇక్కట్లకు గురౌతున్న ఏజెన్సీ నిర్వాహకులు**

**గోదాములకు చేరని సన్నబియం**

*భువనగిరి, డిసెంబర్, 4 ప్రభాతవార్త*

డిసెంబర్ మాసం ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నా పాఠశాలల్లో వడ్డించే మధ్యాహ్న భోజనానికి బియ్యం కొరత ఏర్పడింది. ఇప్పటికే పాఠశాలలకు చేరాల్సిన సన్నబియ్యం బుధవారం సాయంత్రం వంరకు గోదాములకే చేరుకోలేదని తెలిసింది. మధ్యాహ్న భోజన పథకంలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్య దోరణిపై కొరడా జలిపించడంతో పాటు జిల్లా కలెక్టర్ హనుమంతారావు సమూల మార్పులకు శ్రీకారం చుడుతుంటే పాఠశాలలకు చేరాల్సిన సన్నబియ్యం చేరకపోవడంపై ఏజెన్సీ నిర్వాహకులు కొంత ఇబ్బందులకు గురౌతున్నారు. జిల్లా పరిధిలోని కొంత మంది ఏజెన్సీ నిర్వాహకులు పక్క పాఠశాలల నుంచి బియ్యం నిల్వల నుంచి అరువుగా తెచ్చుకుంటూ మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా జిల్లాలో 660 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 39145 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యా బోధన చేస్తున్నట్లు అధికారుల ఘనాంకాలు వెల్లడిస్తున్నాయి. మధ్యాహ్న భోజనాన్ని వడ్డించేందుకు జిల్లాలో 1292 మంది సిసిహెచ్ వర్కర్లను నియమిస్తే వారికి ఆగస్టు మాసం వరకు మాత్రమే గౌరవ వేతనాలను చెల్లించారు. రెండు నెలలు గడిచినా వారికి అందాల్సిన వేతనాలు అందకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించేందుకు నిరుస్సాహాన్ని వ్యక్తపర్చుతున్నారు. జూలై మాసం నుంచి కోడిగుడ్లకు సంబంధించిన బిల్లులు ఏజెన్సీ నిర్వాహకులకు అందకపోవడంతో తాము ఎక్కడ నుంచి అప్పులు తెచ్చి ఎలా వడ్డించాలో తెలియని గందరగోళానికి గురికావాల్సిన వాతావరణం నెలకొన్న కనికరించాల్సిన నాధుడే కరువయ్యాడని పలువురు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ప్రభాతవార్త-ప్రతినిధితో ఆవేధన వ్యక్తం చేశారు. పిఎస్ పాఠశాలల్లో వడ్డించే ఏజెన్సీ నిర్వాహకులకు అక్టోబర్ నుంచి, యుపిఎస్ పాఠశాలల్లో వడ్డించే ఏజెన్సీ నిర్వాహకులకు సెప్టెంబర్ నుంచి, ఉన్నత పాఠశాలల్లో వడ్డించే ఏజెన్సీ నిర్వాహకులకు నవంబర్ మాసం వరకు ప్రభుత్వం నుంచి డైట్ చార్జీలు రాలేదని తెలుస్తుంది. ఒకవైపు బియ్యం కొరత, మరోవైపు డైట్ చార్జీలు నెలల తరబడి చెల్లింపులు నిల్చిపోతుండటంతో మహ్యాహ్న భోజనం వడ్డించేందుకు ఏజెన్సీల నిర్వాహకులు ఆకస్తిని కనపర్చడం లేదు. కాగా పేరుకపోతున్న బకాయిలకు తోడు మార్కెట్‌లో ఉన్న ధరకు అనుగుణంగా కోడిగుడ్లకు రేట్లు చెల్లించడం లేదని ఏజెన్సీ నిర్వాహకులు అధికారుల ముందు తమ గోడును వెలుబుచ్చుతున్నా మెనూ ప్రకారం కోడిగుడ్లను వడ్డించాల్సిందేనని పాఠశాలల నిర్వాహకులు పట్టుబడుతుండటంతో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వం ఒకవైపు పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాల్సిన లక్ష్యంతో మధ్యాహ్న భోజనానికి శ్రీకారం చుడితే డైట్ చార్జీల బకాయిలు ఇప్పటి విడుదల చేయకపోవడంతో నిద్దేశించిన లక్ష్యాలు గాడితప్పుతున్న వాతావరణం క్షేత్ర స్థాయిలో కన్పిస్తుంది.

# రైస్ మిల్లు బూడిద, దుమ్ము ధూళి నుంచి కాపాడాలి

**- శంకర్ సాయి రైస్ మిల్లు ఎదుట బాధితుల ఆందోళన, ధర్నా**

**- పొల్యుషన్ బోర్డు అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త*

రైస్ మిల్లు నుంచి వస్తున్న బూడిద, దుమ్ము ధూళి నుంచి కాపాడాలని మాధవరాయినిగూడెం సమీపంలోని నివాస గృహాల యజమానులు కోరారు. దుమ్ము ధూళికి కారణమవుతున్న శంకర్ సాయి రైస్ మిల్లు ఎదుట ఆందోళన, ధర్నా నిర్వహించి పలువురు మాట్లాడుతూ శంకర్‌సాయి రైస్ మిల్లు బూడిద వల్ల ఇండ్లలో నివసి ంచ లేకుండా ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇండ్లలోకి బూడిద, దుమ్ము ధూళి ఎగసి పడి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇంటి పరిసరాలతో పాటు తినే ఆహార పదార్థాలు సైతం బూడిదమయంగా మారుతున్నాయని అన్నారు. చర్మ వ్యాధులు, కంటి వ్యాధులు వస్తున్నాయని, పిల్లలకు కాలుష్యం తో ఉన్న ఆహార పదార్థాలు తిని ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. వెంటనే పొల్యూషన్ బోర్డు అధికారులు చర్యలు తీసుకొని దుమ్ము ధూళి నుంచి తమ ను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొడాలి రాజారత్నం, ఎస్‌డి.రఫీ, సంజీవరెడ్డి, చందా ప్రసాద్‌రావు, నవీన్, మగ్బుల్‌మేస్త్రీ, జక్కుల కొండలు, బ్రహ్మం, అరుణ, భాగ్యమ్మ, కీర్తన, శ్రీనివాసరావు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

